RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 2 పేజీలు - 8
సంచిక (Issue) : 143 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 16 సెప్టెంబర్, 2022



పేరు మార్చుకున్న ఎయిరిండియా 5లో



కెసిఆర్ నిరంకుశత్వంపై ప్రజల్లో నిరసనలు 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కొత్త సచివాలయానికి
# అంబేడ్కర్ పేరు

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
### సిఎస్‌ను ఆదేశించిన సిఎం కెసిఆర్
### ఇంతకన్నా మంచి నిర్ణయముండదని వెల్లడి
### పార్లమెంటుకు పేరుపై ప్రధానికి లేఖ రాస్తానన్న కెసిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్15(ప్రజామంటలు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్‌కు తెలంగాణ ప్రభుత్వం సమున్నత గౌరవం కల్పించింది. కొత్తగా నిర్మిస్తున్న సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత పేరును పెట్టాలని సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కేంద్ర పరిపాలనా సముదాయ భవనమైన సెక్రటేరియట్‌కు భారత సామాజిక దార్శనికుడు మహామేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేయడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈ నిర్ణయం భారత దేశానికే ఆదర్శమన్నారు. భారత - మిగతా 2లో

## ఆఫ్రికా నుంచి అరుదైన చిరుత పులులు

### మధ్యప్రదేశ్ కునో నేషనల్ పార్కుకు తరలింపు
### 17న ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్15,(ప్రజామంటలు):** అరుదైన చిరుత పులులను కేంద్ర ప్రభుత్వం ఆఫ్రికా ఖండం నుంచి మన దేశానికి తీసుకురానుంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ విమానాన్ని నమీబియా రాజధాని విండ్‌హోక్‌కు పంపింది. వెరైటీగా, పులి ఫేస్‌తో అలంకరించిన బి747 జంబోజెట్ విమానం ఫొటోలను నమీబియాలోని భారత హైకమిషన్ కార్యాలయం విడుదల చేసింది. నమీబియా నుంచి మొత్తం 8 చిరుతపులులను - మిగతా 2లో

## నేడు హైదరాబాద్‌కు అమిత్ షా

### 17న పరేడ్ గ్రౌండ్స్ విమోచనోత్సవంలో జెండా ఎగురవేత
### వీలు కుదిరితే కృష్ణం రాజు కుటుంబానికి పరామర్శ
### పార్టీనేతలతో ప్రత్యేకంగా సమావేశానికి ప్రణాళిక
### అమిత్ షా పర్యటన నేపథ్యంలో పోస్టర్ల కలకలం



**హైదరాబాద్,సెప్టెంబర్15(ప్రజామంటలు):** తెలంగాన విమోచన ఉత్సవాల్లో పాల్గొనేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒకరోజు ముందే హైదరాబాద్ రానున్నారు. శుక్రవారం సాయంత్రం నగరానికి చేరుకోనున్నారు. శనివారం పరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకల్లో ష పాల్గొంటారు. పారా మిలటరీ బలగాల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేస్తారు. అలాగే ఇటీవల చనిపోయిన కేంద్రమాజీ మంత్రి కృష్ణంరాజు కుటుంబ సభ్యులను అమిత్‌షా పరామర్శించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కానీ, అధికారికంగా ఖరారు కాలేదన్నాయి. ఖరారైతే మాత్రం ప్రభాస్‌తో అమిత్ షా సమావేశమయ్యే అవకాశం ఉందని - మిగతా 2లో



### సచివాలయానికి అంబేడ్కర్ పేరు
## చారిత్రక నిర్ణయం
### ఇది దేశానికి ఆదర్శం అన్న ఎమ్మెల్సీ కవిత
### సిఎం కెసిఆర్‌కు మంత్రులు,ఎంపిల కృతజ్ఞతలు

**హైదరాబాద్,సెప్టెంబర్15(ప్రజామంటలు):** తెలంగాణ నూతన సచివాలయానికి బాబాసాహెబ్ బీ.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం యావత్ జాతికి గర్వకారణమని మంత్రులు, ఎంపిలు అన్నారు. ఇది దేశానికి ఆదర్శంకాగలదని అన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ట్విట్టర్‌లో సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవన్ కు కూడా డా. బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారని, ఈ ప్రతిపాదనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిగణలోకి తీసుకుంటారని తాము ఆశిస్తున్నామని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరిని సమాన దృష్టితో చూసి దళిత, వెనుకబడిన వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయుడి పేరును వందలకోట్లతో నిర్మించిన అత్యాధునిక సచివాలయానికి పెట్టడం ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ చర్యతో దళిత, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవం మరింత పెరిగిందని మంత్రి గంగుల తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆత్మ గౌరవానికి ప్రతీక భారత - మిగతా 2లో

## ఆవిష్కరణలకు ప్రభుత్వం ప్రోత్సాహం

### యువత ఉద్యోగాలు సృష్టించేందుకు కృషిచేయాలి - 3ఐ నినాదంతో ముందుకు సాగుతున్నాం: కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్15:** తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తోందని... ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఉద్యోగాల వెంటపడకుండా ఉద్యోగాలు సృష్టించేందుకు కృషిచేయాలని మంత్రి సూచించారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు, సృజనాత్మక ఆలోచనల కోసం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు కేటీఆర్ తెలిపారు. రెండున్నరేళ్ల క్రితం భారత్‌ను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌క్లూజివ్ గ్రోత్, ఇన్నోవేషన్ అనే 3 ఐ నినాదం గురించి తాను ప్రధానికి చెప్పినట్లు గుర్తు చేసుకున్నారు. 75ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నిర్వహణపై రెండున్నర ఏళ్ల క్రితం ప్రధాని నిర్వహించిన సదస్సులో తాను కీలక సూచన చేసినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. 3 ఐ నినాదంతో భారత్ అభివృద్ధి సాధ్యమని ప్రధానితో చెప్పానని.. ఈ అంశంపై ఆయన కూడా ఆసక్తి కనబరిచారని చెప్పారు. 3 ఐ నినాదంలో ముఖ్యమైనది ఇన్నోవేషన్ అని ప్రధాని దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. కొత్త విధానాలు తీసుకురావడం కూడా ఇన్నోవేషన్ కిందకే వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఇన్నోవేషన్ ఇన్ ఇంజినీరింగ్ సదస్సు కార్యక్రమంలో




కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. జేఎన్‌టీయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు ఈ సదస్సు జరుగుతోంది. ఇంజినీర్ల దినోత్సవం సందర్భంగా కేటీఆర్ అందరికీ - మిగతా 2లో

## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ విడుదల

### 24 నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ
### అక్టోబర్ 17న పార్టీ అధ్యక్ష ఎన్నిక



**న్యూఢిల్లీ,సెప్టెంబర్15:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు షెడ్యూల్ విడుదల అయింది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఎన్నిక షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తామని, 24 నుంచి 30 వరకు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 17న అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్ష ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల చేసిన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ ఛైర్మన్ - మిగతా 2లో

## నేటి నుంచి తెలంగాణ జాతీయ
# సమైక్యత వజ్రోత్సవాలు

### జిల్లాల్లో తొలిరోజు భారీ ర్యాలీలకు నిర్ణయం
### హైదరాబాద్‌లో నెక్లెస్ రోడ్డులో ర్యాలీ
### ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన సిఎస్, డిజిపిలు

**హైదరాబాద్,సెప్టెంబర్15(ప్రజామంటలు):** ఈ నెల 17న జరిగే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల నిర్వహణకు చురుకుగా ఏర్పాట్లను చేస్తున్నారు. 16 నుంచి 18 వరకు మూడ్రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే సిఎం కెసిఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో సిఎస్ సోమేశ్ కుమార్, డిజిపి మహేందర్ రెడ్డిలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ - మిగతా 2లో







## పరేడ్ గ్రౌండ్స్‌లో భారీగా విమోచనోత్సవ ఏర్పాట్లు

### కొనసాగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల రిహార్సల్స్
### ఏర్పాట్లను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్15(ప్రజామంటలు):** తెలంగాణ విమోజన దినోత్సవం సెప్టెంబర్ 17ను గతంలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుతామన్న బీజేపీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను కేంద్ర సాంస్కృతిక శాఖ చేపట్టింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో బీజేపీ అనేక కార్యక్రమాలు చేపట్టింది. 17న శనివారం పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారు. ఇందులో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఉదయం భాగ్యలక్ష్మి ఆలయం నుంచి అసెంబ్లీ ముందున్న సర్దార్ పటేల్ విగ్రహం వరకు మహిళా బైకు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పరేడ్ గౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. రిహార్సల్స్‌ను పరిశీలించారు. ఇదిలావుంటే దపరేడ్ గ్రౌండ్ ప్రాంగణం దగ్గర బీజేపీకి వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అమిత్ షా చెప్పుల దగ్గర పెట్టిన నాయకుడు ఎవరని వేల సంఖ్యలో పోస్టర్లు అంటించారు. 20 ప్రశ్నలతో కూడిన పోస్టర్లను కంటోన్మెంట్ యువత పేరుతో అంటించారు. తెలంగాణకు మెడికల్ కాలేజ్, పసుపు బోర్డు, హైదరాబాద్ ఐటీఐఆర్ , కాజీపేట్ రైల్ కోచ్ ఫ్యాక్టరీ హామీలు ఏమయ్యాయని పోస్టర్లలో ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు - మిగతా 2లో

## ప్రజానాడి




## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జెలెన్‌స్కీ

### గాయాలతో తప్పించుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు

**కీవ్,సెప్టెంబర్15:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ పెను ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు. రాజధాని కీవ్‌లో ఆయన ప్రయాణిస్తున్న కారును మరో ప్యాసింజర్ వాహనం ఢీకొట్టింది. అయితే ఈ ప్రమాదంలో జెలెన్‌స్కీ తీవ్రమైన గాయాలేమీ కాలేదని, ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నారని జెలెన్‌స్కీ ప్రతినిధి సెర్హీ నైకిఫొరోవ్ తెలిపారు. అయితే ఈ యాక్సిడెంట్ ఎప్పుడు జరిగిందనే - మిగతా 2లో

### తెలంగాణలో ప్రతి జిల్లాకో
# మెడికల్ కాలేజీ

### వైద్యారోగ్య రంగానికి భారీగా నిధుల కేటాయింపు
### మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తున్నామన్న మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,సెప్టెంబర్15 (ప్రజా మంటలు):** తెలంగాణ వచ్చాక ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి హరీష్ రావు తెలిపారు. కేంద్రం మనకు మొండి చేయిచూపినా కెసిఆర్ కాలేజీల ఏర్పాటుకు పూనుకున్నారని అన్నారు. ప్రతీ ఏడాది 233 పీజీ సీట్లను యాడ్ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో యూజీ సీట్లు 800 సీట్లు ఉంటే వాటిని 2840కు పెంచామని చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల అడ్మనిస్ట్రేషన్ బలోపేతం చేస్తున్నామని...ఆరోగ్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం..రూ. 11,440 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిందని గుర్తు చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ కేర్ ఆసుపత్రిలో హ్యూగో రోబోటిక్స్ అసిస్టెడ్ సిస్టం మంత్రి హరీశ్ రావు - మిగతా 2లో

## 75 ఏళ్లలో ఇంటింటికీ నీరు ఇవ్వాలన్న

# ఆలోచన లేదు

**రాష్ట్రపతి అకనే ముర్ము ఊరుకు కరెంట్**

**క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఫర్ ఇండియాలో మంత్రి కెటిఆర్**



**హైదరాబాద్,సెప్టెంబర్15:** 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇంటింటికీ నీళ్లు ఇవ్వాలనే ఆలోచన ఎందుకురాలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము వచ్చాక వాళ్ల ఊరుకు కరెంటు వచ్చిందని, 2022 వరకు కూడా కరెంట్, నీళ్లు లేని ఇల్లు దేశంలో ఉండడం మన దురదృష్ట మన్నారు. క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఫర్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ నిర్వహిస్తున్న 36వ చాప్టర్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్స్ కార్యక్రమానికి మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మనకు క్వాలిటీ అనగానే విదేశాలు గుర్తుకు వస్తాయన్నారు. భారత్ అంటేనే శక్తివంతమైన దేశమని, 1986లో చైనా, భారత్ రెండు దేశాల జీడీపీ ఒకేరంగా ఉండేదన్నారు. కానీ, ఇప్పుడు 5.7శాతం ఎక్కువ వృద్ధి రేటు సాధించిందన్నారు. చైనా అంత వృద్ధి రేటు అంత పెరగడానికి మూడు కారణాలు ఉన్నాయని తెలిపారు. సింగిల్ మైండ్ ఫోకస్ థింగ్స్, ప్రపంచ అతిపెద్ద ఫార్మా క్లస్టర్లతో ముందుకెళ్తోందన్నారు. అద్భుతమైన క్వాలిటీ మనదగ్గర ఉందని, క్వాలిటీ తక్కువగా ఉన్న చైనా ముందుకెళ్తోందని.. కానీ, క్వాలిటీ ఉన్న మనం ఎందుకు ముందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. ఇక్కడ కుల, మతాలు చూస్తూ వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇవే మాటలతో నాలుగు ఓట్లు సంపాదించుకునే ప్రయత్నం తప్ప వేరే ఆలోచన లేదన్నారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎనిమిదేళ్ల కిందట తెలంగాణ రాక ముందు పరిశ్రమ రంగం, తెలంగాణ వచ్చాక, కేటీఆర్ పరిశ్రమల మంత్రి అయ్యాక ఎలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవచ్చు అన్నారు. కరెంట్ లేక పవర్ హాలీడేలు ఉండేవని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా కుదేలైందన్నారు. టీఎస్ ఐ పాస్‌తో పరిశ్రమల అనుమతులు వేగంగా జరుగుతున్నాయన్నారు. 24 గంటల కరెంటుతో పారిశ్రామిక రంగం ముందు కెళ్తుందని తెలిపారు. కేటీఆర్ నాయకత్వంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెరిగిందని, కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలతో ఐటీ, ఇండస్ట్రీ సెక్టార్లు దేశంలో మొదటి స్థానంలో నిలిచాయని ప్రశంసించారు. టీ హబ్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది, మొదటి స్థానంలో నిలిచిందని, టీ వర్క్స్ అనే సంస్కరణ గొప్పగా సాగుతోందన్నారు.



## ఆఫ్రికా నుంచి అరుదైన చిరుత పులులు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియాకు తీసుకొస్తున్నారు. ఇందులో ఐదు ఆడ, మూడు మగ చిరుతలు ఉన్నాయి. బి747 జంబోజెట్ విమానం చీతాలతో బయలుదేరి 16 గంటలు ప్రయాణించి జైపూర్‌లో ల్యాండ్ అవుతుంది. అక్కడి నుంచి మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్కుకు చిరుతలను తరలిస్తారు. ఈనెల 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆ ఆఫ్రికా పులులను స్వయంగా ప్రధాని మోడీ కునో నేషనల్ పార్క్ లోకి రిలీజ్ చేయనున్నారు. దేశంలో చిరుతలు అంతరించిపోయాయని 1952లో భారత ప్రభుత్వం ప్రకటించింది. వాటి పునరుద్ధరణ కోసం పునరుత్పత్తి ప్రాజెక్టును చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## కొత్త సచివాలయానికి

# అంబేడ్కర్ పేరు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలందరికీ అన్ని రంగాల్లో సమాన గౌరవం దక్కాలనే అంబేద్కర్ మహాశయుని తాత్వికతను తెలంగాణ ప్రభుత్వం అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్నదన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సబ్బండ వర్గాలను సమున్నత స్థాయిలో నిలుపుతూ కొనసాగిస్తున్న స్వయం పాలన రాష్ట్రం ఏర్పాటైన అనతి కాలంలోనే దేశానికి ఆద మహాశయుని పేరును రాష్ట్ర సెక్రటేరియట్‌కు పెట్టడం ద్వారా మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. భారత నూతన పార్లమెంట్ భవనానికి సైతం అంబేద్కర్ పేరును పెట్టాలని ఏదో ఆశామాషీకి కోరుకున్నది కాదని, భారత దేశ గౌరవం మరింతగా ఇనుమడించబడాలంటే, భారత సామాజిక తాత్వికుడు రాజ్యాంగ నిర్మాత పేరును మించిన పేరు లేదనే విషయాన్ని ఇటీవలే అసెంబ్లీ సాక్షిగా



ర్శంగా నిలువడం వెనక డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు ఇమిడి ఉన్నాయన్నారు. అంబేద్కర్ దార్శనికతతో రాజ్యాంగంలో ఆర్టికల్-3 పొందుపరచడం ద్వారా మాత్రమే తెలంగాణ నేడు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైం దన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా వర్గాలతో పాటు పేదలైన అగ్రకులాల ప్రజలకు కూడా మానవీయ పాలన అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తున్నదన్నారు. అంబేద్కర్ కలలుగన్న భారతదేశంలో భిన్నత్వంతో కూడిన ప్రత్యేక ప్రజాస్వామిక లక్షణం ఉన్నదని పేర్కొన్నారు. ఫెడరల్ స్ఫూర్తిని అమలు చేయడం ద్వారా మాత్రమే అన్ని వర్గాలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించ బడుతాయనే అంబేద్కర్ స్ఫూర్తి మమ్మల్ని నడిపిస్తున్నదన్నారు. భారతదేశ ప్రజలు కుల, మత, లింగ, ప్రాంతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు సమానంగా గౌరవించబడి, అందరికీ సమాన అవకాశాలు కల్పించబడడమే నిజమైన భారతీయత ఆనాడే నిజ భారతం ఆవిష్కృతమౌతుందని అభిప్రాయపడ్డారు.అందుకోసం మావంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో దార్శని కతతో ముందుకుపోతూ, అనతి కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, అంబేద్కర్ ప్రకటించుకున్నామన్నారు. అందుకు సంబంధించిన తీర్మానాన్ని కూడా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించిందని గుర్తు చేశారు. ఇదే విషయమై భారత ప్రధానికి త్వరలో స్వయంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని నూతనంగా నిర్మిస్తున్న భారత పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును పెట్టాలని తాను మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. భారత నూతన పార్లమెంటు భవనానికి కూడా అంబేద్కర్ పేరును పెట్టాలని ఏదో ఆశామాషీకి కోరుకున్నది కాదని అన్నారు. భారతదేశ గౌరవం మరింతగా ఇనుమడించబడాలంటే, అంబేద్కర్ పేరును మించిన పేరు లేదనే విషయాన్ని ఇటీవలే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించాం. అందుకు సంబంధించిన తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇదే విషయమై నేను ప్రధాని మోదీకి త్వరలో స్వయంగా లేఖ పంపుతాను. తెలంగాణ ప్రభుత్వ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని నూతనంగా నిర్మిస్తున్న భారత పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరును పెట్టాలని నేను మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నానని కేసీఆర్ ప్రకటించారు.

## నేటినుంచి తెలంగాణ జాతీయ

# సమైక్యత వజ్రోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఇప్పటికే జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సూచించారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాల్లో 16నుంచి 18వరకు కట్టుదిట్టంగా నిర్వహించబోతున్నారు. 16న ప్రతి నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహిస్తారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల సహకారంతో 15 వేల మందితో భారీ ర్యాలీ, సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. హాజరైన ప్రజలకు భోజనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. 17న జిల్లా కేంద్రాల్లో ముఖ్య అతిథిచే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించను న్నారు. హైదరాబాద్‌లో జరిగే బంజారా భవన్ ప్రారంభానికి జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు ఎస్టీలను తరలించబోతున్నారు. 18న జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, కళాకారులను, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం చేస్తారు. 16 నుంచి 18 వరకు ప్రభుత్వ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో సిఎం కెసిఆర్ జెండా ఆవిష్కరిస్తారు. ఇకపోతే నెక్లెస్ రోడ్డులో శుక్రవారం భారీర్యాలీ నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలసి స్వయంగా పరిశీలించారు. నక్లెస్ రోడ్డు, పీపుల్స్ ప్లాజా నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు ఆ రోజున జరిగే భారీ ర్యాలీ నిర్వహణ ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఆ ర్యాలీ లో భారీ సంఖ్యలో సాంస్కృతిక బృందాలు పాల్గొంటాయిని, తెలంగాణ సాంస్కృతిక, వారసత్వ విశేషాలను తెలిపే రంగుల ర్యాలీని ఉంటుందని ఆయన తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఆదివాసిల గుస్సాడీ నృత్యాలు, గోండు, లంబాడీ తదితర 30 రకాల కళారూపాలను ప్రదర్శించే కళాకారులు ఆ భారీ ర్యాలీలో పాల్గొంటారని, ర్యాలీలో పాల్గొంటున్న కళాకారులకు , ప్రజలకు తగు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆ రోజున ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ర్యాలీ తదనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పాల్గొంటారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారని తగు విధంగా భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బారికేడింగ్‌లు, పారిశుద్ధ్య సదుపాయాలు, తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా, తగు రవాణా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో వాహనాలను పార్కింగ్ చేసే ప్రదేశాలను గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

## తెలంగాణలో ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం మూడు టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి హరీష్ రావు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏడాదికి వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఐటీలో హైదరాబాద్ మేటిగా ఉందని....వైద్యంలోనూ మేటిగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు..ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ సాధారణ డెలివరీలు పెరగాలని... సర్జరీలు తగ్గాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో అవసరం ఉన్న పరీక్షలు మాత్రమే చేయాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల మీద కొన్ని సందర్భాల్లో నెగిటివ్ ఉంటుందని...ఆ నెగిటివ్ పోవాలన్నారు. కేర్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ కేసులు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు కోరారు. కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకోవడం ఎంతో అవసరమని మంత్రి హరీష్ రావు అభిప్రాయపడ్డారు. తద్వారా రికవరీ పెరుగుతుందని చెప్పారు. పేషెంట్ ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గితే..,వారికి బిల్ తగ్గుతుందన్నారు. బెస్ట్ ట్రీట్మెంట్ తో పాటు, అఫర్డబుల్ ట్రీట్మెంట్ అందించాలని సూచించారు. చికిత్స కోసం ఎంతోమంది నగరానికి వస్తున్నారని...హైదరాబాద్‌లో మెడికల్ టూరిజం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. సీఎం కేసీఆర్ కల్పిస్తున్న అవకాశాల వల్ల ఇక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయన్నారు.

## ఆవిష్కరణలకు ప్రభుత్వం ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. జేఎన్‌టీయూలో నాకు చాలా మంది మిత్రులున్నారని గుర్తు చేసుకున్నారు.కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన ఇన్నోవేషన్ కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిచ్చాయని మంత్రి కేటీఆర్ అన్నారు. కొత్త రాష్ట్రం ఏర్పడినపుడు పారిశ్రామిక విధానంపై కేసీఆర్ చర్చించారని తెలిపారు. పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలు, ఆలోచనలు సీఎం స్వీకరించారని పేర్కొన్నారు. విద్యుత్, పరిశ్రమలకు అనుమతుల జాప్యంపై సమస్యల గురించి వారు వెల్లడించారు. వాణిజ్య విధానాలపై బృందాన్ని పంపి అధ్యయనం చేయిస్తామని సీఎం వారికి చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేద్దామని తెలిపారు. ఆయా దేశాల్లో అనుసరిస్తున్న విధానాలతో పారిశ్రామిక విధానం తెచ్చారని కేటీఆర్



గుర్తు చేశారు. కొద్ది నెలల వ్యవధిలోనే టీఎస్‌ఐపాస్ విధానం అమల్లోకి తెచ్చామన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వం, మున్సిపాలిటీ అనుమతులతో సంబంధం లేకుండా ఈ విధానాన్ని రూపొందిం చామని అన్నారు. పరిశ్రమలు తమకు తాము ధ్రువీకరించుకునే చేసుకోవడం కూడా కొత్త విధానం అని కేటీఆర్ అన్నారు. కాలుష్యం, భవన నిర్మాణం, భద్రతా ప్రమాణాలపై పరిశ్రమలే ధ్రువీకరించాలని పేర్కొన్నారు. తమకు తాము ధ్రువీకరించిన మొదటి



రోజు నుంచే కార్యకలాపాలు ప్రారంభించవచ్చని కేటీఆర్ చెప్పారు. భారత్‌లో మరెక్కడా లేనివిధంగా నూతన పారిశ్రామిక విధానం తెచ్చామని తెలిపారు. దేశంలో చాలాచోట్ల సింగిల్ విండో విధానం అమలు చేస్తున్నట్లు చెబుతారు.. సింగిల్ విండో వెనక మరిన్ని విండోలు ఉంటాయనేది వాస్తవమని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో మాత్రం సింగిల్ విండో విధానంలో అలా జరగదని తెలిపారు. 15 రోజుల్లో అనుమతులు రాకపోతే 16వ రోజు అనుమతి వచ్చినట్లే భావించాలని తెలిపారు. కొత్త విధానంతో అవినీతి, అనుమతుల్ల జాప్యం నివారించ గలిగామని చెప్పారు. టీఎస్‌ఐపాస్ ద్వారా 8 ఏళ్లలో 20 వేలకు పైగా అనుమతులు ఇచ్చామని పేర్కొన్నారు. రూ.2.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగలిగామని అన్నారు. పరిశ్రమల ద్వారా 16 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించామని కేటీఆర్ వెల్లడించారు.

## సచివాలయానికి అంబేడ్కర్ పేరు

# చారిత్రక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్. అంబేద్కర్ అని న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సచివాలయానికి అందరివాడైనా అంబేద్కర్ పేరు పెట్టడం మనందరికీ గర్వకారణం అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులతో ప్రతి ఒక్కరూ తల ఎత్తుకొని ధైర్యంగా, ఆత్మగౌరవంతో జీవిస్తు న్నారు. అలాంటి మహానుభావుని పేరుని తెలంగాణ సచివాల యానికి పెట్టడం మనందరికి గర్వకారణం అన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గొప్ప చరిత్ర కలిగిన వారిలో డా.బీఆర్.అంబేద్కర్ ఒకరని, అలాంటి మహనీయుడి పేరు సచివాలయానికి పెట్టడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామికి ఔన్నత్యానికి ఒక సమున్నత ప్రతీకైన జాతి నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టి ఆయన పట్ల తనకున్న గౌరవాన్ని సీఎం చాటుకున్నారని మంత్రి ప్రశంసించారు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి



సాధ్యమన్న అంబేద్కర్ సిద్ధాంతం ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు స్వప్నం సాకారమైందన్నారు. మరోవైపు కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని మంత్రి డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల వారికి అభిమానం, గౌరవం ఉంటే ఈ ప్రాంత బీజేపీ నేతలు పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 17న ఎన్టీఆర్ గ్రౌండ్ లో నిర్వహించనున్న జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం మంత్రి తలసాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర నూతన సెక్రటేరియట్ కు అంబేద్కర్ పేరు పెట్టడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, సీఎస్ సోమేశ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. నూతన సచివాలయ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలన్న నిర్ణయం.. ఆ మహనీయుడికి సీఎం కేసీఆర్ ఇచ్చే అరుదైన గౌరవం అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అభివర్ణించారు. సీఎం కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన కొనియాడారు.ఈ మేరకు ఇంతటి చారిత్రత్మక నిర్ణయం తీసుకున్నందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంత్రి జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వర్తమాననికి అంబేద్కర్ చరిత్ర తెలుసునేందుకు ఇదొక గొప్ప అవకాశంగా ఉంటుందన్నారు. దేశంలోని మిగతా రాష్ట్రాలు ఇదే సంప్రదాయం పాటిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. దేశ రాజధానిలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవిం చిందన్నారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పెట్టాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సెక్రటేరియట్ కు అంబేద్కర్ పేరు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడానికి, దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన పరిపాలనా భవనం సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించడం పట్ల రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ నూతన భవనానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టే వరకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచుతూనే ఉంటామన్నారు. అలాగే ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ కు అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందిం చారని, అందులో పొందుపర్చిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. కేసీఆర్ ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని అన్ని వర్గాల ప్రజల భద్రత, సంక్షేమం, సముద్ధరణకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని వద్దిరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాల వాళ్లు తెలుసుకునేందుకు గాను హుస్సేన్ సాగర్ తీరాన 125 అడుగులలో విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ స్మృతి కేంద్రాన్ని గొప్పగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే అన్ని వర్గాల వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో 1,000 గురుకులాలను నడిపిస్తున్నారని వివరించారు. అసెంబ్లీ తీర్మానం పట్ల సానుకూల నిర్ణయం వచ్చే వరకు టీఆర్ఎస్ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచుతూనే ఉంటుందని వద్దిరాజు స్పష్టం చేశారు.

## నేడు హైదరాబాద్‌కు అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపాయి. శనివారం పరేడ్ గ్రౌండ్‌లో విమోచన ఉత్సవాలు ముగిశాక పార్టీ ముఖ్య నేతలతో అమిత్ షా సమావేశం కానున్నారు. రాష్ట్ర ఆఫీసు బేరర్లతో, జిల్లా అధ్యక్షులు, ఇన్ చార్జ్ లు, ప్రధాన కార్యదర్శులతో సమావేశమై రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నారు. అదేరోజు ప్రధాని మోడీ బర్త్ డే కావడంతో పార్టీ ఏర్పాటు చేసే సేవా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, విమోచన ఉత్సవాలపై ఏర్పాటు చేసిన పోస్టర్లను టీఆర్ఎస్ నేతలు చింపేశారని బీజేపీ నేతలు ఆరోపించారు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామన్నారు. అయితే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో వెలిసిన పోస్టర్లు కలకలం సృష్టించాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిధిలో కేంద్రానికి, మోదీకి వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏవిధంగా సాయ పడిందో చెప్పాలని డిమాండ్ చేస్తూ కంటోన్మెంట్ యువత పేరుతో వెలిసిన పోస్టర్లు కలకలం రేపాయి.

17న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న సభలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో నగరంలో పోస్టర్లు కలకలం సృష్టించాయి. అమిత్ షా పర్యటనను వ్యతిరేకిస్తూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అర్ధరాత్రి పోస్టర్లు వెలిశాయి. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఏ విధంగా సాయపడిందో చెప్పాలని డిమాండ్ చేస్తూ పరేడ్ గ్రౌండ్స్ పరిధిలో పోస్టర్లు కనిపించాయి. కంటోన్మెంట్ యువత పేరుతో వెలిసిన ఈ పోస్టర్లలో కేంద్ర ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అమిత్ షా చెప్పుల దగ్గర పెట్టిన నాయకుడు ఎవరో చెప్పుకోవాలంటూ కొన్ని పోస్టర్లు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిధిలో వెలిశాయి. అమిత్ షా సభను ఉద్దేశించి తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన నాయకులు వీళ్లే అంటూ మరికొన్ని పోస్టర్లు కనిపించాయి. కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ రాష్ట్రానికి అభివృద్ధి విషయంలో ఏ విధంగా సహకరించారో చెప్పాలంటూ 20 ప్రశ్నలతో కూడిన పోస్టర్లు కంటోన్మెంట్ యువత పేరుతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వెలిశాయి. అయితే వీటిని బిజెపి కార్యకర్తలు తొలగించారు.

## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల

# షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

మధుసూదన్ మిస్త్రీ అన్ని పీసీసీ కార్యాలయాల్లో ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రతినిధులందరికీ పార్టీ గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ కొనసాగనుందని వివరించారు. ఐడెంటిటీ కార్డుపై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, ఐడీ కార్డుపై ఫోటో లేని వారు.. ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 20 తర్వాత ఓటర్ల లిస్ట్ అందుబాటులోకి పెడతామని, నిన్న ప్రదేశ్ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించామని వివరించారు. ఏఐసీసీ అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా జరుగుతుందని, ఎవరూ ఎటువంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఏఐసీసీ అధ్యక్ష పదవికి ఒక్కరి కంటే ఎక్కువ మంది పోటీ పడితే ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ వెల్లడించారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో భారీగా

# విమోచనోత్సవ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఏ విధంగా సహకరించారో చెప్పాలని పోస్టర్లలో



డిమాండ్ చేశారు. దీనిపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే పోస్టర్లను చించేశారు. బీజేపీ ప్రజాదరణ చూడలేకే ఇలాంటివి చేస్తున్నారని ఆరోపించారు. చట్ట విరుద్ధంగా పోస్టర్లు అంటిచారని.. దీనిపై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జెలెన్‌స్కీ

(మొదటి పేజీ తరువాయి)

విషయాన్ని ఆయన తెలియజేయలేదు. అధ్యక్షుడు జెలెన్‌స్కీ రాజధాని కీవ్‌లో తన కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్యాసింజర్ కారు వచ్చి ఆయన ప్రయాణిస్తున్న కారుతోపాటు కాన్వాయ్‌లోని మరో వాహనాన్ని ఢీకొట్టింది. అయితే జెలెన్‌స్కీకి స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. అధ్యక్షుడితోపాటు ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌కు వైద్యులు చికిత్స చేశారు. అనంతరం జెలెన్‌స్కీని అంబులెన్సులో తరలించామన్నారు. అయితే జెలెన్‌స్కీని పరిశీలించిన వైద్యులు.. ఎలాంటి తీవ్రమైన గాయాలు కాలేదని చెప్పారని ఆయన వెల్లడించారు.



మెట్ట హరి కిరణ్ జగిత్యాల్ చెందిన సేవ రంగంలో రవీంద్ర భారతి హైదరాబాదులో విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చర్ అకాడమీ జాతీయ స్థాయిలో అందించే గౌతమి 2022 నంది అవార్డు పురస్కారాన్ని అందుకున్నాడు



జగిత్యాల జనరల్ ఆసుపత్రి (మాతా శిశు) ని పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం ఆసుపత్రి లో ఓపి సేవలు, పేషెంట్ ల ఆరోగ్య వివరాలు వైద్యులను అడిగి తెలుసుకొని, పేషెంట్ లతో మాట్లాడి వైద్య సేవలు, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.



జగిత్యాల పట్టణానికి చెందిన వి6 రిపోర్టర్ లక్ష్మణ్ బావ పోతు రాజనర్సు బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. వెంట కౌన్సిలర్ తోట మల్లికార్జున్, నాయకులు చింత గంగాధర్, కూతురు శేఖర్, వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




జగిత్యాల జిల్లా బంజారా జేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సెప్టెంబర్ 17న హైదరాబాద్ లో ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా బంజారా భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆవో బంజారా చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. పాల్గొన్న నాయకులు సురేందర్ నాయక్, తిరుపతి నాయక్, జవహర్ నాయక్, నందు నాయక్, బాపురావు, దశరథ నాయక్, తదితరులు

## అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**


**జగిత్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** రాయికల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చింతలూరు గ్రామ వార్డ్ మెంబర్ సరళ దంపతులు వారి అనుచరులు 10 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి టీఆరెఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు నాగరాజు, నాయకులు సురేందర్ నాయక్, రాజు,ఎస్టీ సెల్ అధ్యక్షులు బాపు రావు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులకు గుడి కట్టారు...

- తల్లిదండ్రుల ప్రతిరూపాలను విగ్రహ రూపంలో ప్రతిష్టించారు...
- కొడుకులు లేని లోటును తీర్చిన కూతుళ్లు..

**గొల్లపల్లిసెప్టెంబర్ 15 ( ప్రజా మంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో ఏడాది కిందట కరోనా మహమ్మారితో వారం రోజుల వ్యవధిలో మృతి చెందిన తల్లిదండ్రులకు వారి జ్ఞాపకార్థం వారి ఇద్దరి కూతుళ్లు కలిసి గుడి కట్టారు. గుడి కట్టడమే కాకుండా మాతృమూర్తుల విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించి ప్రతిష్టించి తల్లిదండ్రుల పట్ల తమకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు. ఇద్దరు కూతుళ్లు అందులో భాగంగా గురువారం పెద్దలకు బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని కూతుళ్లు నిర్వహించారు .ఈ సందర్భంగా పితృదేవతలకు పిండ ప్రదానం చేసి ప్రత్యేక పూజలు చేశారు. కొడుకులు లేని లోటును ఈ మాదిరిగా తీర్చుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్న వైనం ప్రతి ఒక్కరిని కన్నీళ్లు పెట్టిస్తుంది. పూర్తి వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన సంధ్య వేణి రాజన్న- లక్ష్మీ దంపతులు సింగరేణిలో ఉద్యోగం చేసి పదవి విరమణ అనంతరం గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవిస్తూ ఉండేవారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉండగా వారికి వివాహాలు చేశారు. 2020 సంవత్సరంలో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి బారినపడి వారం రోజుల వ్యవధిలో ఇద్దరు మృతి చెందారు. దీంతో కుమార్తెలు రజిత రమాదేవి ఆరు లక్షలు



వెచ్చించి గుడిని నిర్మించారు. అందులో తల్లిదండ్రుల విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పండగ సందర్భంగా గ్రామానికి వచ్చి తల్లిదండ్రులకు ప్రత్యేక పూజలు చేస్తూ తమ ప్రేమ అభిమానాలను చాటుకున్నారు.

## ములుకనూర్‌లో ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని ములుకనూర్ లో నూతన ఆసరా ఫించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో ప్రగతి సాధించిందన్నారు. అలాగే అన్ని పథకాలకు అర్హులైన వారందరికీ ఇంకా ఎటువంటి సంక్షేమ పథకాలు అందుతాయో అనే దానిపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి మంచి నీరు , 24 గంటలు విద్యుత్, శాంతిభద్రతలు, నిరుపేదల ఆడపిల్లల కోసం కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ వంటి అనేక పథకాలు తీసుకోచ్చారని చెప్పారు. అలాగే రైతులకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.



## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**జనగామ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరుణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఈ ర్యాలీ చేపట్టామన్నారు. ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో భారత సైన్యం నిజాం నవాబుపై సైనిక చర్యలు చేపట్టే క్రమంలో నిజాం తలవంచి తెలంగాణ ప్రాంతానికి విమోచన లభించిందని, ప్రజలంతా సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని జరపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, మహిళా మోర్చా జనగామ జిల్లా ఇన్చార్జి రాణి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత, ఉడుగుల రమేష్, మహిళా మోర్చా నాయకురాలు నీరజ, సంధ్య, రజని, స్వప్న, మహేశ్వరి, రాజేశ్వరి, బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, బోనగిరి



పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, ప్రధాన కార్యదర్శి సంపత్, గోధుమల అశోక్ పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం గోడ పత్రిక ఆవిష్కరణ

**ఎబివిపి**

**కరీంనగర్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల ముందు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం స్వతంత్ర వేడుకలు నిర్వహించుకోవాలని పిలుపునిస్తూ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 17,1948 విమోచన దినోత్సవం తెలంగాణకు అసలైన స్వాతంత్రం అన్నారు. నైజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవాలు ఘనంగా జరుపుకుందాం అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు చమర గీతం పాడి స్వేచ్ఛ స్వాతంత్రాలను పొందిన సెప్టెంబర్ 17,1948 తేదీ తెలంగాణ ప్రజలకు ముమ్మాటికి విమోచన దినమేనని, నిజమైన స్వాతంత్ర దినోత్సవమని నైజాం విముక్త స్వాతంత్ర అమృత్యోత్సవాల నిర్వహించాలి. తెలంగాణ ప్రజల పోరాటలకు, సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వానికి ఆనాటి నిజాం నిరంకుశ పాలన సెప్టెంబర్17న తలొగ్గిందన్నారు. తదనంతరం హైదరాబాద్ సంస్థానం భారత్ యూనియన్ లో విలీనం కావడంతో తెలంగాణకు అసలైన స్వాతంత్రం లభించినట్లు అయిందన్నారు. సెప్టెంబర్ 17,1948 తెలంగాణ ప్రజలకు ఈనెల 17 తేదీ నుండి 2023 సెప్టెంబర్ 17 వరకు సంవత్సర కాలం పాటు నైజాం విముక్త స్వాతంత్ర అమృత్యోత్సవాల కార్యక్రమాలు ఎబివిపి అధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. సంవత్సరం



పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఘనంగా జరుపుకొని విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు శివవర్ధన్, నితీష్, యోగేష్, నాగరాజు, అన్వేష్, శివకుమార్, శ్రీలేఖ, సౌమ్య, ప్రవళిక పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజన సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**జనగామ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 17న ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైదరాబాద్ లో ప్రారంభించనున్న ఆదివాసి భవన్, బంజారా భవన్ కు సంబంధించిన వాల్ పోస్టర్, స్టిక్కర్స్ ను గురువారం జనగామ జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య తన చాంబర్ లో డి.సి.పి. సీతారాం, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆదివాసి గిరిజన సమ్మేళనానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆదివాసి గిరిజనులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లే వారు తమ తమ గ్రామపంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్ ఈ డిస్టిక్ మేనేజర్ దుర్గారావు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాసరావు సీనియర్ అసిస్టెంట్ ఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మస్థైర్యం

(కవిత)



మదిని మదించి
మనసును బాధించకు
చీత్కారాలే సత్కారాలుగా
అభాండాలే ఆభరణాలుగా
చూటి పోటి మాటలే
చురకత్తుల్లా మలుచుకో
బంధాలే బాధించిన
భరోసాగా బతుకు
ఒంటరినని దిగులు చెందకు
నీ ఓర్పు నీ సహనమే
వెయ్యి ఏనుగుల బలం
కష్టాలలో కన్నీరే
తోడై నిలుచును
ఆస్తిపాస్తులు ఆడంబరాలే
ఆనందాన్ని ఆయుష్షును నిచ్చేవి కావు
ఆత్మస్థైర్యం గట్టిదైతే
అడ్డంకులు గడ్డిపూసలే
కాలం కలిసి వస్తుంది
కష్టాల కడలిని తీరుస్తుంది

రచన
చాపల మహేందర్
మాణిక్యపురం
జనగామ జిల్లా



జగిత్యాల పట్టణానికి చెందిన గోల్డ్ స్మిత్ ఆకోజు కృష్ణమూర్తి కొద్ది రోజుల క్రితం కుటుంబంతో సహా ఆత్మహత్యయత్నం చేయగా, ఇప్పటికే తండ్రి, కూతురు మృతి చెందగా, నిన్న కుమారుడు, ఈ రోజు ఉదయం భార్య శైలజ నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. తండ్రి కృష్ణమూర్తి గత నెల 24న, కుమార్తె గాయత్రీ సెప్టెంబర్ 5న, కొడుకు ఆశ్రిత్ 13న మృతి చెందగా నేడు సెప్టెంబర్ 14న భార్య శైలజ మృతి చెందింది.

## అనారోగ్యంతో మృతి చెందిన దోర్నాల అబ్బమ్మ కుటుంబానికి బియ్యం అందజేత

**జనగామ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** జనగామ పట్టణ పోపా



ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన దోర్నాల అబ్బమ్మ కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతిని తెలిపి 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పోపా జనగామ పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అక్కలదేవి సింహాద్రి, పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్ధన్, దోర్నాల కుమార్, కాముని శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు మదాసు ఎల్లయ్య, నల్ల చిన్న ఆంజనేయులు, పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్, కోశాధికారి బిట్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా

## భా.జా.పా. లో చేరుతున్న గంగిశెట్టి రాజేశం

**మల్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్రానికి




చెందిన గంగిశెట్టి రాజేశం రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో మరియు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని మండల కేంద్రం నుండి కొండగట్టు అంజన్న దర్శించుకుని సైకిల్ యాత్రగా భాగ్యనగరం చేరుకొని, సెప్టెంబర్ 17 భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ లోకి గంగిశెట్టి రాజేశం చేరుతున్నట్లు మండల బిజెపి నాయకులు తెలిపారు. రాజేశం ఆటో నడుపుకుంటూ జీవనం పొందుతున్నాడు. భారత్ మాతాకీ జై నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి. బండి సంజయ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ప్రయాణం సాగిస్తున్నాడు.



మహబూబ్ నగర్ పట్టణంలో రైతుల కోసం పాలమూరు నీళ్ల పోరు 24 గంటల నిరాహార దీక్ష చేపట్టిన వైయస్సార్ టిపి పార్టీ అధినేత్రి షర్మిలను కలిసి దీక్షలో పాల్గొన్న జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ చేవెళ్ల స్వామి.

# గవర్నర్ వ్యవస్థ రద్దుకు సమయమిదే!

అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడు తాజాగా తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్ అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉంది. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగించాలన్న డిమాండ్ చేస్తున్నారు. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా కోట్లాది రూపాయలు వృధా అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవు తున్నాయి. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. గతంలో అనేక అనుభవాలు చూశాం. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో? మనకు అనుభవం ఉంది. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. తెలంగాణ గవర్నర్ తమిళసై ఇటీవల రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆమె అనవసర విషయాల్లో తలదూర్చే ప్రయత్నాలు చేస్తున్నారని టిఆర్ఎస్, లెఫ్ట్ పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా



వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. ఇప్పటి వరకు ఉన్న అనుభవాలను క్రోడీకరించి ముందుకు సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి. అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజానికెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. అసెంబ్లీలో బలాల తేడా ఉన్నప్పుడు రెండు పార్టీలను పిలిచి వారి బలాన్ని తెలుసుకుని వారినే ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలి. నరేంద్రమోడీ ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తు న్నారు. దానినే తగిన విధానంగా కొనసాగించారు. ఇందుకు ఆయన కాంగ్రెస్ అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీకృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. ఇలాంటి తప్పిదాలు లేకుండా చూసేలా చట్టాలు చేసుకోవాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలులాగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మాట్లాడే బొమ్మ

అందమైన కొయ్య బొమ్మలు తయారు చేసే కొండపల్లిలో అనేక మంది కొయ్య బొమ్మలు అమ్మి జీవనం సాగించే వారు. శంకరయ్య కూడా మంచి మంచి కొయ్య బొమ్మలు చేసి వాటికి చూడముచ్చటైన రంగులు అద్ది వాటిని ప్రజలకు అమ్మి డబ్బులు సంపాదిం చేవాడు. ఒక రోజు శరభయ్య చాలా శ్రద్ధగా బొమ్మలు చెక్కడం ప్రారంభించాడు. బోమ్మ చెక్కడం పూర్తయ్యో సరికి ఆ బొమ్మ ఉన్నట్టుండి శరభయ్య చేతి నుండి జారి పడింది. గట్టిగా పట్టుకున్నా కూడా బొమ్మ జారి పడటం ఆశ్చర్యానికి గురిచేసింది. క్రింద పడి ఉన్న బొమ్మను జాగ్రత్తగా ఎత్తి చెక్క గూట్లో పెట్టాడు శరభయ్య. మళ్ళీ పనిలో నిమగ్నం అయిన శరభయ్యకు ఎవరో పిలిచిన శబ్దం వినబడింది. చుట్టు చూస్తే ఎవరు లేరు మళ్ళీ తన పని తాను చేసు కోవడం మొదలుపెట్టాడు . మళ్లీ శరభయ్య అని పిలిచిన శబ్దం .
ఆ శబ్దం నమ్మడానికి సఖ్యంగా లేని కొయ్య బొమ్మ నుండి వస్తోంది. ఏం జరుగుతోందో తెలియని ఆయన ఆశ్చర్యంతో దగ్గరికి వెళ్ళి బొమ్మను పట్టుకున్నాడు.
" శంకరయ్య నువ్వు నన్ను చాలా అందంగా మలిచావు. వన్నె తరగని రంగులు అద్దావు నన్ను ఇంత ముచ్చటగా తయారు చేసిన నీకు ఏదైనా చేద్దామని అనుకుంటున్నాను" అంది ఆ బొమ్మ. పక్కున నవ్వాడు శరభయ్య. "ఎందుకు నవ్వుతున్నావు?" అంది బొమ్మ.
"ఏం లేదు నిన్ను నేను చూడముచ్చటగా మలచానో లేదో తెలియదుగాని, నువ్వు చాలా తమాషాగా మాట్లాడుతున్నావు. నువ్వు అసలే కదలలేని కోయ్యబోమ్మవు అలాంటిది నాకెలా సహాయం చేస్తావు" అంటూ అమాయకంగా అడిగాడు.
అందుకు ఆ కొయ్య బొమ్మ "ఓహెూ అదా నీ అనుమానం మరి చెప్పవే నేను తలుచుకుంటే ఎగర గలను, మాట్లాడగలను. ఏదైనా చేయగలను అనుమానం వీడి మొదట చెప్పు "



అంది బొమ్మ.
అప్పుడు వాళ్ళ నాన్న చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి శరభయ్యకు "ఏ వస్తువైనా సరే ఒక్క మంచి వాని దగ్గర ఉంటే అది వందల మందికి ఉపయోగపడుతుంది".వెంటనే "ఐతే నిన్ను ఒకరి చేతికి ఇస్తాను నువ్వు వారు చెప్పినట్టే వినాలి" అన్నాడు శరభయ్య.
సరే అంది బొమ్మ. దాన్ని భద్రంగా చేత బట్టుకొని ఆ ఊరి మాష్టారు దగ్గరకు తీసుకెళ్ళాడు. జరిగినదంతా చెప్పి దీన్ని సరైన రీతిలో ఉపయోగించమని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు శరభయ్య.
దీన్ని బడిలో పిల్లలకు ఎలా వినియోగించాలి . సరదాగా ఆటలు ఆడిస్తే దానిపై వ్యాపకం పెంచుకొని చదువులు పాడుచేసుకొనే ప్రమాదం ఎంతైనా ఉంది. మరేం చేస్తే బాగుంటుందని ఆలోచించారు మాష్టారు.
ఇలా మాట్లాడే బొమ్మ మాష్టారి వద్ద ఉందని ఊర్లోని పిల్ల లందరికీ తెలిసిపోయింది.
ఉదయాన్నే అందరూ దాన్ని చూడాలని ఎంతో ఉత్సుకతతో బ్యాగులు తగిలించుకుని వచ్చేసారు. అందరి చురుకుదనాన్ని చూసిన మాష్టారు పిల్లలందరినీ ఉద్దేశించి "మీకు ఈ రోజు నుండి నేను చెప్పే పాఠాలు అన్నీ మరొక్కమారు ఈ బొమ్మ మీకు పునఃచరణ చేస్తుంద"న్నారు.
పిల్లలందరూ మాష్టారు పాఠం చెప్పడం పూర్తవగానే బొమ్మకుడా చెప్పడం దాన్ని ఎంతో సంతోషంతో వింటున్న పిల్లల్లో చెప్పలేనంత మార్పు కనపడింది.
తాను ఇచ్చిన బొమ్మ ఉపయోగపడిందని శరభయ్య, పిల్లలకు పాఠాలకోసం దాన్ని ఉపయోగించిన మాస్టారుతో పాటూ తాను కూడా మంచి కార్యక్రమంలో భాగమైనందుకు బొమ్మ కూడా సంతోషించింది.

**- సింగంపల్లి శేష సాయి కుమార్,**
**రాజంపేట, 8639635907**

## మలేరియా వ్యాధి పట్ల అవగాహన అవసరం


### సెప్టెంబర్ 16... సర్ రోనాల్డ్ రాస్ వర్ధంతి

ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం అత్యవసరం. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు.
సర్ రోనాల్డ్ రాస్ (13 మే, 1857 - 16 సెప్టెంబర్, 1932) బ్రిటిష్ వైద్యుడు, శాస్త్రవేత్త. ఆయనకు మలేరియా పారసైట్ జీవితచక్రానికి చెందిన పరిశోధనకు 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేసింది. భారతీయ వైద్య సేవలో 1881 లో ప్రవేశించి 25 సంవత్సరాలు పనిచేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు.
1895 మార్చి 20న ఆయన లండన్ నుండి బయలుదేరి, ఏప్రిల్ 24న సికింద్రాబాదు చేరాడు. కస్టమ్ ఆఫీసులో తన సామాను క్లియర్ కావడానికి ముందే, అతను నేరుగా బొంబాయి సివిల్ హాస్పిటల్ కి వెళ్ళి, మలేరియా రోగుల కోసం వెతుకుతూ రక్త నమూనాలు సేకరించడం ప్రారంభించాడు. రాస్ మే 1895 లో దోమల కడుపు లోపల మలేరియా పరాన్నజీవి ప్రారంభ దశలను గమనించి నప్పుడు తన పరిశోధనలో మొదటి ముఖ్యమైన అడుగు వేశాడు. 1896 జూన్‌లో ఆయనను సికింద్రాబాద్‌కు బదిలీ చేశారు. రెండు సంవత్సరాల పరిశోధన వైఫల్యం తరువాత, జూలై 1897 లో అతను సేకరించిన లార్వా నుండి 20 వయోజన "గోధుమ" దోమలను సంవర్ధనం చేయగలిగాడు. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. రొనాల్డ్ రాస్ భారతదేశం లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరాలో జన్మించాడు. ప్రస్తుతం "మినిస్టర్స్ రోడ్"గా పిలిచే రహదారిని 2000 సంవత్సరం వరకు "సర్ రోనాల్డ్ రాస్ రోడ్" అనేవారు.
మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్నజీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణజీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి. అందులో ...ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి.
దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్నజీవులు విభజన చెంది చిట్లిపోతాయి.దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘ శ్వాస, రక్తలేమి చిహ్నాలు మరియు స్పృహ కోల్పోవడం జరుగుతుంది.
చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించ వచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు.
1946నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు





సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) కింద మలేరియా జీవులను చూడ గలుగుతారు.
మలేరియా బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే.. వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించడం మేలు. దోమలు ఉండకుండా చూసుకోవాలి. ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెలెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతి రోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడం వల్ల దోమలు రాకుండా ఉంటాయి.
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం. తద్వారా రోగ నిరోధక వ్యవస్థ బలోపేతమై, రోగాల బారిన పడకుండా ఉంటాం. వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి.
అధిక ప్రొటీన్లు ఉన్న పాలు పెరుగు, మజ్జిగ మలేరియా వ్యాధి ఉన్నవారు కణజాలాన్ని అధికంగా కోల్పోవడం వలన మలేరియా ఉన్నవారు తమ ఆహార ప్రణాళికలో ప్రొటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్ మరియు అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహద పడతాయి. అధిక ప్రొటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి.
ఎలాక్ట్రోలైట్స్ మరియు నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వ సామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరి నీరు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్ సి సమృద్ధిగా కలిగిన బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్లయిన నారింజ, బత్తాయి, ద్రాక్ష, అనాసపనస, నిమ్మ మొదలైన ఆహార పదార్థాలతో పాటు బి- కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

## భాష గణితంలా గొప్ప తార్కికతను పెంపొందిస్తుంది





భారత భాషల రమణీయత
గాంది వంశత్తినర్ వైశియ కులత్తై శేర్ న్దవర్ గళ్.
ఆదియిల్ మళిగై వియాపారి గళాగ ఇరున్దు ఇరు క్కిఱార్ గళ్ ఎన తెరిగిఱదు.
ఆనాల్,ఎన్ తాత్తా కాలత్తిల్ ఇరుందు మూన్రు తలైముఱై గళాగ కథియ వారిల్ ఉళ్ళ సుదేశ సంస్థానంగల్ పలవట్రిల్ మొదన్ మంతిరి గళాగ ఇరుందు ఇరుక్కిన్ఱనర్.
ఓతా గాంది ఎన్ర ఉత్తమ చందిర గాంది,ఎన్నుడైయ పాట్టనార్.
పై ఏడు వాక్యాలు తమిళం.
దానికి అనువాదమిలా.
గాంధి వంశీయులు వైశ్య కులానికి చేరినవారు.
ఆదిలో మడిగె వ్యాపారులుగా ఉండి ఉన్నారు అని తెలుస్తున్నది.అయినా ,నా తాత కాలము నుండి మూడు తరాలుగా కథియ వాడులో ఉన్న స్వదేశ సంస్థానములు పలవాటిలో మంత్రులుగా ఉండి ఉన్నారు.ఓతా గాంది అనే ఉత్తమ చంద్ర గాంధి, నా యొక్క తాత గారు.
తల్లి భాషలో దగ్గర దగ్గర ప్రవీణులు మీరు.దీన్ని పలు మార్లు చదువుండ్రి దయచేసి.మీకు ఇతర భాషలు రావని ఎవరు చెప్పారండీ? 10-08-2022
ఇలా రాస్తూ ఇవాళ్టికి నెల గడిచింది.
చక్కగా స్పందిం చారు. బాగోగులు చెప్పారు.
ఆనందంగ వుంది.ఏ ప్ర ణాళిక లేకుండ రాస్తున్నాను.ఐనా ఆదరించారు.
ధన్య వాదాలు.మనందరికి వున్న ఈ మాత్రం జ్ఞానమైనా పంచుకున్నాం.
రోజూ ఓ అరగంట ఆలోచించి మరో అరగంటలో రాసేవాణ్ణి.ఐతే రోజంతా దాదాపు అందరితో ముచ్చటించాను.నాకు మీ నుంచి చాలా కొత్త విషయాలు సాయి.నేర్చుకోవడంలో నిత్యం ఆనంభరితుణ్ణి అవుతుంటాను.
ఇక..ఇవాళ.. చిన్నగ మలయాళం పోస్ట్.
గాంధి కుటుంబక్కార్ బనియ జాతియిల్ పెట్టవరాణు అవర్
ఆద్యకాలత్తు పల చరక్కు కచ్చవడక్కారాయి ఇరున్ను ఎన్ను కాణున్ను.ఎన్నాల్ ఎండె ముత్తచ్చన్
ముతల్ క్కు మూన్ను తలముఱగళ్ ఓళం అవర్‌కత్తియవారిలె పల నాట్టురాజ్యంగళిలుం మంత్రి స్థానం వహిచ్చు వరిగ యాయిరున్ను.
గాంధీ కుటుంబీకులు బనియ కులానికి చెందిన వారు.
వారు ఆద్యకాలంలో పలు సరకుల వ్యాపారులు అయి వున్నారు అని కనిపిస్తున్నది.ఐనా నా ముత్తాత నుంచి మూడు తరాల వరకు వారు కథియవాడులోని పలు సంస్థానాలలో మంత్రి స్థానం వహించుచు వచ్చుచున్నారు.
మనస్సిలాయో...మన్నున వట్టిందా?

**డా. నలిమెల భాస్కర్, 11-08-2022**

## తిరుమలలో కోట్ల ఆదాయం వస్తున్నా పారదర్శకత శూన్యం

### భక్తకోటికి ఎప్పటికైనా సమాధానం చెప్పకోవాల్సిందే

**తిరుమల,సెప్టెంబర్15:** తిరుమలకు సంబంధించిన విషయాలను మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు గతంలో లేవనెత్తిన అంశాలను మూలన పడేశారు. రాజకీయంగా వాడుకోవడం ద్వారా సమస్యను గత టిడిపి ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది. ఇప్పుడు ఆలయాల్లో ఉన్న సమస్యలపై జగన్ సర్కార్ దృష్టి పెట్టాలి. తిరుమల సమస్యలపై చర్చించకుండా కేవలం పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించరాదు. ఇదో రకంగా స్వామి భక్తులను అవమానించడం తప్ప మరోటి కాదు. సమస్యను లేవనెత్తితే చర్చించే ధైర్యం చేయలేకపోయారు. ప్రపంచ ప్రఖ్యాత అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతి దేవస్థానం (టిటిడి) స్వార్థపూరిత రాజకీయాలకు రణక్షేత్రంగా మారడం అవాంఛనీయం. బాబు హయాంలో టిటిడి ఛైర్మన్‌గా సుధాకర్ యాదవ్ నియామకంతో అది పరాకాష్టకు చేరింది. తిరుమల ఆలయ ప్రధాన అర్చకులుగా వ్యవహరించిన రమణదీక్షితులు టిటిడికి సంబంధించి కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు లేవనెత్తారు. విమర్శలనూ సంధించారు. తిరుమలలో అవినీతి కైంకర్యాలు, అప్పనంగా దోచుకునే అభరాణాల అమ్యామ్యాలపై ఆయన సంధించిన ప్రశ్నలకు సమాధానమివ్వాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా ఎదురుదాడికి దిగింది. అయితే జగన్ అధికారంలోకి వచ్చాక ఈ సమస్యలను ఆయన కూడా పట్టించు కోవడం లేదు. సమస్యను పట్టించకోకుండా పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేశారు. ప్రజాసేవయే పరమావధిగా ఏర్పాటైన టిటిడి పాలక మండలి తర్వాత తర్వాత కాలంలో రాజకీయ నాయకులకు అధ్యాత్మిక విడిదిగా మారిపోయింది. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కూడా ఇందుకు అతీతుడు కాదు. భక్తులు సమర్పించిన కానుకలతో సొంత



సేవలు చేసుకుంటున్నారు. ధార్మిక కార్యక్రమాలను పక్కన పెట్టారు. అన్యమత ప్రచారాలు జరుగుతున్నా తేలికగా తీసుకున్నారు. గతంలో తిరుమల సంపదతో పేదలకు అత్యాధునిక వైద్య సేవలు, ఉన్నత విద్యాసముపార్జన చేసేందుకు వీలుగా విద్యా సంస్థలు నెలకొల్పి మానవ సేవే ప్రధానమని చాటారు. జంతు సంపదను, వృక్ష సంపదను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టి పర్యావరణహితానికీ కృషి సల్పారు. అలాంటి విశిష్టత ఉన్న తిరుమల, తిరుపతి దేవాలయాలు ఇప్పుడు రాజకీయ నేతల స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారిపోవడం దురదృష్టకరం. గతంలో అర్చకులు, సిబ్బంది సంక్షేమం కోసమంటూ ఏర్పాటు చేసిన ధార్మిక పరిషత్‌ను తర్వాత కాలంలో ఎత్తివేశారు. కోటానుకోట్ల సంపదపైనా, బంగారు, వజ్ర తదితర ఆభరణాల నిర్వహణపైనా ప్రభుత్వ జవాబుదారీతనం, పారదర్శకతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో భక్తకోటికి తెలియచేయాలి. కోట్లాది రూపాయల సంపాదన పోగుపడుతున్నా అవన్ఈన ఎక్కడికి పోతున్ఆనయో..సరైన రీతిలో వెచ్చిస్తున్నారో తెలియడం లేదు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారి దర్శనానికే ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తెచ్చారు. వీటిని సరిదిద్దుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

# విమోచనోత్సవాలను ప్రారంభించిన బిజెపి



### భాగ్యలక్ష్మి ఆలయం నుంచి మహిళల బైక్ ర్యాలీ
### ఆలయంలో ప్రత్యేక పూజలతో ప్రారంభించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్15:** తెలంగాణ విమోజన దినోత్సవం సెప్టెంబర్ 17ను గతంలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలకు పోటీపోటీ కార్యక్రమంగా మారింది. సెప్టెంబర్ 17 ను జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరుపుతున్న తెలంగాణ సర్కార్.. తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుతామన్న బీజేపీ చెబుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో బీజేపీ, టీఆర్ఎస్‌లు పోటా పోటీగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. సెప్టెంబర్ 17 శనివారం పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారు. అదే రోజున ఎన్టీఆర్ గ్రౌండ్‌లో టీఆర్ఎస్ ప్రభుత్వం సభ నిర్వహించనుంది. ఈ క్రమంలో గురువారం ఛార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద నుంచి ఆరెంజ్ బ్రిగేడ్ ర్యాలీ ప్రారంభమైంది. బీజేపీ ఆధ్వర్యంలో వందల మంది మహిళలతో ఆరెంజ్ బ్రిగేడ్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం



ర్యాలీలో పాల్గొననారు. ర్యాలీ అసెంబ్లీ ముందున్న సర్దార్ పటేల్ విగ్రహం వరకు మహిళల బైక్ ర్యాలీ చేపట్టారు. సెప్టెంబరు 17న కేంద్రం ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ విమోచన అమృత మహోత్సవాలు నిర్వహించనుంది. అమృత మహోత్సవాల్లో భాగంగా పార్టీ తరుపున బీజేపీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ ఆధ్వర్యంలో వందల మంది మహిళలతో ఆరెంజ్ బ్రిగేడ్ బైక్ ర్యాలీ నిర్వహించారు. గురువారం ఉదయం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బైక్ నడుపుతూ బైక్ ర్యాలీని ప్రారంభించారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి పెరేడ్ గ్రౌండ్స్ మీదుగా అసెంబ్లీ ముందున్న సర్దార్ పటేల్ విగ్రహం వరకు మహిళల బైక్ ర్యాలీ సాగింది.

# పార్లమెంట్‌కు అంబేడ్కర్ పేరు పెట్టేలా చూడాలి

### ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసిన గద్దర్

**హైదరాబాద్,సెప్టెంబర్15:** దేశరాజధాని ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కలిసి వినపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా గద్దర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీపై యుద్ధం చేయడానికి సీఎం కేసీఆర్ వెంట నడవడానికి నేను సైతం సిద్ధం అని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాగా, అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అలాగే మంత్రి కేటీఆర్ ఇదే అంశంపై తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసినా అంశాన్ని ఎంపీ రంజిత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం సముచితమేనని అన్నారు. ఇదే విషయాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని వారికి హామీ ఇచ్చారు.

# కెసిఆర్ నిరంకుశత్వంపై ప్రజల్లో నిరసనలు

### తెలంగాణలో నయా నిజాం పాలన - భరోసా బైక్ ర్యాలీలో బిజెపి ఎంపి లక్ష్మణ్

**వికారాబాద్,సెప్టెంబర్15:** తెలంగాణలో సీఎం కేసీఆర్ నిరంకుశత్వంపై ప్రజలు, ఉద్యోగులు విసిగిపోయారని పార్లమెంట్ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. నిజాంను తరిమి కొట్టినా నాయ నిజాంగా కెసిఆర్ అవతరించాడని మండిపడ్డారు. జిల్లాలో బీజేపీ నిర్వహించిన భరోసా బైక్ ర్యాలీ కార్యక్రమానికి బిజెపి పార్లమెంట్ సభ్యుడు లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి చంద్రశేఖర్ చెపట్టిన 'మీ సమస్యలపై నా పోరాటం' వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ జేపీ నడ్డా అమిత్ షా పిలుపు మేరకు బీజేపీ ర్యాలీ నిర్వాహిస్తోందన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసిన ల్యాండ్, లిక్కర్, ఇసుక మాఫీ ఉన్నాయని ఆరోపించారు. ప్రధాని మోదీ పాలనపై నమ్మకంతో ప్రజలు బీజేపీకి మద్దతుగా ఉన్నారన్నారు. టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, మూడు ఎకరాల భూమి



ఇస్తానని కేసీఆర్ అన్న వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో రూపాయికి కిలో బియ్యంలో కేంద్రం 30 రూపాయలు ఇస్తోందన్నారు. దేశంలో బీజేపీ హయాంలోనే రోడ్ల నిర్మాణం



జరిగిందన్నారు. తెలంగాణలో ఈ నెల 17న తెలంగాణ విమోచన దినం ప్రభుత్వం జరపకపోవడం సిగ్గుచేటన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ, కొమరం బీమ్‌ల చరిత్రను ప్రజలకు తెలియ చేయాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వాని కూకటి వేళ్లతో పీకి వేయడానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని లక్ష్మణ్ పిలుపు ఇచ్చారు.మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేసింది.. ఆంధ్రోలు కాదని కేసీఆర్ అని అన్నారు. రైతులకు సబ్సిడీ, రుణ మాఫీలు చేయకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. పక్క రాష్ట్రాల రైతులకు ఖర్చులు చేసి ప్రగతి భవన్‌లో చర్చలు చేస్తారని విమర్శించారు. తెలంగాణ రైతులతో మాట్లాడడానికి సీఎం కేసీఆర్‌కు సమయం లేదా అని ప్రశ్నించారు. వికారాబాద్ మెడికల్ కళాశాలకు మర్రి చెన్నారెడ్డి పేరు పెట్టాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రైతుబీమాతో కుటుంబానికి ధీమా

### ఇవన్నీ ఉచితాలని అనగలమా: ఎంపి కవిత

**మహబూబాబాద్,సెప్టెంబర్15:** తెలంగాణ వ్యాప్తంగా రైతుబంధు ఉచిత విద్యుత్, రైతుబీమా వంటి పథకాలు రైతులకు వరంగా నిలిచాయని, కేంద్రం దీనిని కాదని



చెప్పగలదా అని, ఇది ఉచితం ఎలా అవుతుందో కూడా చెప్పాలని ఎంపి మాలోత్ కవిత అన్నారు. బిజెపి కావాలని చేస్తున్న వాదనలో పసలేదని అన్నారు. దేశంలో సంక్షేమాన్ని బలంగా అమలు చేస్తున్న తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శించడం సరికాదని అన్నారు. రైతుబంధు పథకం కింద ఇచ్చిన చెక్కులతో పెట్టుబడికి ఆసరా దక్కిందన్న ఆనందం రైతుల్లో వ్యక్తం అవుతోంది. ఎకరాకు ఐదువేల చొప్పున అందచేస్తున్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నగదును అందజేశారు. ఆయా జిల్లాలో అత్యధికంగా ఉన్న గిరిజన రైతులు రైతుబంధు పథకం ద్వారా ఎక్కువ సంఖ్యలో ప్రయోజనం పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలిసారిగా అన్నదాతలను ఆదుకునేందుకు దేశ చరిత్రలోనే రైతుబంధు పథకాన్నిప్రవేశపెట్టి రైతులకు సాగు సహాయాన్ని ఉచితంగా అందించే కార్యక్రమం విజయవంతంగా కొనసాగించిందని ఎంపి అన్నారు. రైతును రాజు చేయాలని.. అప్పులపాలవుతున్న రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వారికి ఆర్థికంగా అండదండగా నిలిచింది.అన్ని విధాలుగా రైతులకు మేలు చేసే విధంగా ఉందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న ఈ ఉచిత పెట్టుబడి సహాయం కార్యక్రమానికి రైతుల నుంచి అనూహ్య స్పందన లభించింది. గత పాలకులు ఏనాడూ ఇలా ఆలోచించలేదని రైతుబంధు అందుకున్న రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్షేమ దిశగా కొనసాగుతూ ప్రతీ ఇంటా ఆనందాన్ని నింపుతున్న ప్రభుత్వాన్ని రైతులంతా ఆశీర్వదించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు నిరంతరంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అధికారయంత్రాంగం మొత్తం ఈకార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసింది. ఇలాంటి పథకాన్ని కాపీకొట్టిన కేంద్రం దీనిని ఎలా ఉచితమని అంటుందని కవిత నిలదీశారు. కేంద్రం రాజకీయాలు మానాలని, ప్రజల సంక్షేమాన్ని కాంక్షించాలని అన్నారు.

# రాయికల్ ఆస్పత్రిలో మందుల కొరత

### రోగులకు కనీస సౌకర్యాలు మృగ్యం
### స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,సెప్టెంబర్15:** రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సంరక్షకులతో ఆయన మాట్లాడారు. వైద్య సిబ్బందితో కలసి వార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు లేవన్న విషయాన్ని గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా ఎప్పుడైనా అర్ధాంతరంగా నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా ఇన్వర్టర్ సదుపాయం ఉండాలి కదా.. ఎందుకు పెట్టుకోలేదని ప్రశ్నించారు. సాధారణ రోగాలకు కూడా మందు బిళ్లలు ఇవ్వడం లేదని పలువురు రోగులు చేసిన ఫిర్యాదును వైద్యుల దృష్టికి తీసుకెళ్లిన ఆయన ఆస్పత్రిలో మల్టీ విటమిన్ ట్యాబ్‌లెట్లు ఉండాలి.. మీ వద్ద లేకపోతే స్టాకు పంపమని రాయాలి కదా.. డ్రగ్స్ కంట్రోలర్ కు రాస్తే.. ప్రభుత్వానికి రాశాం.. రాలేదని చెప్పి మిన్నకుండిపోతే ఎలా అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వైద్యం అనేది ఈ రోజుల్లో ఖరీదైపోయింది.. సామాన్యులు, పేదలకు ప్రభుత్వ ఆస్పత్రులే దిక్కు.. ఇక్కడ అన్ని రుగ్మతలకు చికిత్స చేసేలా సదుపాయాలుండాలి.. కానీ ఏవీ కనిపించడం లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, అధికారులు కనీస బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. గర్భిణిలు, ప్రసవాలు



చేస్తున్నప్పుడు పుట్టిన చిన్నారులకు చికిత్స అందించేందుకు పిల్లల వైద్యులు కూడా అందుబాటులో ఉండాలి కదా.. లేరని చెప్పి ఊరికే ఉండిపోతే ఎలా అని ప్రశ్నించారు. డెంగ్యూ జ్వరాలతో ప్రజలు ఓవైపు మరణిస్తూ ఉంటే ప్రభుత్వాసుపత్రిలో కనీసం మల్టీ విటమిన్ టాలబెట్లు కూడా లేవు.. మండల కేంద్రాల్లోని ఆస్పత్రులను నిర్వీర్యం చేస్తున్నారు.. గ్రామాల్లో వైద్య శిబిరాలైనా ఎందుకు పెట్టడం లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జిల్లా అధికారులను నిలదీశారు. జిల్లా కలెక్టర్ రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి పెట్టి వైద్య చికిత్సకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# కస్తూర్బా పాఠశాలల్లో సమస్యల తిష్ట

### మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్,సెప్టెంబర్15:** రాష్ట్రంలోని కస్తూర్భా పాఠశాలల సమస్యలపై బీసీ విద్యార్థి సంఘం నేతలు తాటికొండ విక్రం గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేశారు. కస్తూర్భా స్కూళ్లలో చదువుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోతున్నారని చెప్పారు. కస్తూర్భా పాఠశాలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు చదువుతున్నారని, అయితే వారంతా సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. హాస్టళ్లలో సరైన పోషకాహారం, సురక్షిత మంచి నీరు అందించడం లేదని తెలిపారు. రోగమొస్తే కనీసం ప్రాథమిక చికిత్స అందించడానికి నర్సులు, డాక్టర్లు లేరని ఫిర్యాదు చేశారు. స్వంత భవనాలు లేక ఊరి చివరన ఉన్న అదె భవనాల్లో పాఠశాలలను ఏర్పాటు చేశారని, దీంతో పాములు, తేళ్ల బారిన పడి విద్యార్థులు చనిపోతున్నారని పేర్కొన్నారు.
రాజ్యాంగం ప్రకారం పేద వర్గాలకు ఉచితంగా దక్కాల్సిన విద్యా హక్కును రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని తెలిపారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం, సీఎస్ పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని హెచ్చార్సీని బీసీ విద్యార్థి సంఘం నేతలు కోరారు.

# ప్రగతిశీల శక్తులు ఏకమవుతున్నాయి

### సీపీఐ నేత చాడ వెంకట్ రెడ్డి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్15:** కేసీఆర్ బీజేపీ వ్యతిరేక వైఖరి తీసుకున్నాక ప్రగతిశీల శక్తులు ఏకమవుతున్నాయని సీపీఐ నాయకులు చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. సీపీఐ జాతీయ మహాసభల్లో దేశానికి దశ దిశ నిర్దేశించే రాజకీయ తీర్మానం చేస్తామని ఆయన వెల్లడించారు. మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీని ఓడించే శక్తి టీఆర్ఎస్‌కు ఉన్నందునే ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక నియంతృత్వ పాలన సాగుతోందని ఆయన ఆరోపించారు. మైనార్టీలు, దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రతిపక్షాల రాష్ట్ర ప్రభుత్వాలపై మోడీ సర్కారు కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రగతిశీల, ప్రజాతంత్ర శక్తులతో ఒక వేదిక ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# పేరు మార్చుకున్న ఎయిరిండియా

### ఇకనుంచి విహాన్‌గా నామకరణం
### వెల్లడించిన టాటా గ్రూప్ సంస్థ

**ముంబై,సెప్టెంబర్15:** టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిర్ ఇండియా సంస్థ కీలక ప్రకటన చేసింది. పేరు మార్చుకోబోతున్నట్లు వెల్లడించింది. కొత్త పేరుతో ప్రయాణికుల ముందుకు వస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ఎయిర్ ఇండియా పేరు.. విహాన్‌గా మారనుందని పేర్కొంది. అలాగే.. కంపెనీ తన దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రణాళికలను కూడా ప్రకటించింది. భారతీయ మూలలతో ప్రపంచ స్థాయి గ్లోబల్ ఎయిర్‌లైన్‌గా మరోసారి సత్తా చాటేందుకు,




స్థిరపడేందుకు సమగ్రమైన ట్రాన్స్‌ఫర్మేషన్ ఎలాన్‌ను ఆవిష్కరించింది. కొత్త ప్రణాళికలలో భాగంగా ఎయిర్ ఇండియా తన నెట్‌వర్క్, ఫ్లీట్ రెండింటినీ మరింత వృద్ధి చేయనుంది. అలాగే కస్టమర్ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడం, విశ్వసనీయత, సమయ పాలన, పనితీరును మెరుగు పరచడం, సాంకేతికత, స్థిరత్వం, కొత్త ఆవిష్కరణలు, పెట్టుబడులపై దృష్టి వంటి కీలక అంశాలన్నింటికీ కంపెనీ అధిక ప్రాధాన్యం ఇవ్వనుంది. టాటా గ్రూప్ పెద్ద లక్ష్యాన్ని నిర్దేశిరచుకుంది. రాబోయే ఐదేళ్లలో ఎయిర్ ఇండియా దేశీ మార్కెట్‌లో తన వాటాను కనీసం 30 శాతానికి పెంచుకోవడానికి లాన్ చేస్తోంది. ప్రస్తుతం ఇది 8 శాతంగా ఉంది.
అదే సమయంలో ప్రస్తుత మార్కెట్ వాటాలో అంత ర్జాతీయ సర్వీసులను గణనీయంగా పెంచుకోవాలని చూస్తోంది. ఎయిర్ ఇండియా తన ఉద్యోగుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. 'విమానయాన సంస్థ తక్షణ దృష్టి ప్రాథమిక అంశాలను పరిష్కరించడం, వృద్ధికి దోహదపడే నిర్ణయాలపైనే ఉంది. గ్లోబల్ ఇండస్ట్రీ లీడర్‌గా ఎదగడానికి దీర్ఘకాల దృష్టితో ముందుకు వెళ్తాం' అని కంపెనీ పేర్కొంది.



# విలీనం, విమోచనం అంటే తెలియకుండా మాటలా?

### గవర్నర్ తమిళసై వ్యాఖ్యలపై గుత్తా అభ్యంతరం
### తన పూర్వ భావజాలాన్ని కొనసాగిస్తున్నారని విమర్శలు

**నల్లగొండ,సెప్టెంబర్15:** కొంతమంది బాధ్యత లేకుండా సెప్టెంబర్ 17ను విలీనం, విమోచనం అంటూ.. ప్రజల భావోద్వేగాలతో చెలగాటం ఆడటం దౌర్భాగ్యమని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమం అంటే ఎంటో తెలియనివారు కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై కూడా విమోచన దినమని వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పారు. నల్లగొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలిసి 74 ఏండ్లు పూర్తవుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గవర్నర్ తమిళసై తన పూర్వ పార్టీ భావజాలాన్నే అనుసరిస్తున్నారని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థకు ఉండే గౌరవాన్ని పోగొట్టొద్దని సూచించారు. ఇక సెప్టెంబర్ 17 సందర్భంగా పరేడ్‌గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం సభ నిర్వహించడం సరికాదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్నది ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ.. ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# దేశంలో స్వల్పంగా పెరిగిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్15:** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. బుధవారం 5 వేల కేసులు నమోదవగా, గురువారం ఆ సంఖ్య 6422కు పెరిగింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 4,45,16,479కి చేరింది. ఇందులో 4,39,41,840 మంది కోలుకోగా, 5,28,250 మంది మృతిచెందారు. మరో 46,389 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా, గత 24 గంటల్లో 5,748 మంది కరోనా నుంచి బయటపడ్డారని, 14 మంది మరణించారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. రెండు రోజులుగా కరోనా కేసులు పెరుగుతుండటంతో రోజువారీ పాజిటివిటీ రేటు 2.04 శాతానికి పెరిగిందని తెలిపింది. ఇక మొత్తం కేసుల్లో 0.10 శాతం కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని, రికవరీ రేటు 98.71 శాతం, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నది. ఇప్పటివరకు 215.98 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని, బుధవారం ఒక్కరోజే 31,09,550 మందికి వ్యాక్సిన్ ఇచ్చామని వెల్లడించింది.

# తెలంగాణలో 50 లక్షల మందికి ఫించన్లు

### ఆసరా పెన్షన్ల పంపిణీలో మంత్రి నిరంజన్

**వనపర్తి,సెప్టెంబర్15:** తెలంగాణలో 50 లక్షల మందికి ఫించన్లు అందిస్తున్నామని వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా విపత్తు మూలంగా కొత్త ఫించన్ల పంపిణీ కొంత ఆలస్యం అయిందన్నారు. గురువారం జిల్లాలోని ఖిల్లాఘణపురం మండలకేంద్రంలో నూతన ఆసరా పింఛన్లు లబ్దిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. నీటి తీరువా లేకుండా ఉచితంగా సాగునీరు, ఉచితంగా వ్యవసాయానికి 24 గంటల కరంటు ఇస్తున్నది ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇస్తున్నామన్నారు. బడుగు, బలహీనవర్గాలకు మేలు జరగాలన్న తలంపుతోనే సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు

### వెంటనే బస్ సౌకర్యానికి ఆదేశించిన బాజిరెడ్డి

**నిజామాబాద్,సెప్టెంబర్15:** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి నిజామాబాద్ మార్గమధ్యంలో చేగుంట సమీపంలో మోడల్ స్కూల్ విద్యార్థులు పడుతున్న అవస్థలను చూశారు. వాహనాన్ని నిలిపి.. విద్యార్థుల సమస్యలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆటో కోసం వేచి చూస్తున్నామని విద్యార్థులు సమాధానమిచ్చారు. స్పందించిన ఆయన ఆటో ప్రయాణం సురక్షితం కాదని.. ఆటోనిండా ప్రమాదకరంగా తెలిపిన ఆయన.. వెంటనే మెదక్ రీజనల్ మేనేజర్‌కు ఫోన్ చేశారు. చేగుంట మోడల్ స్కూల్ నుంచి నర్సింగ్ మున్సిపల్ పట్టణానికి వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆర్టీసీ చైర్మన్ ఆదేశించారు. శుక్రవారం నుంచి విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం సమయంలో బస్ సర్వీసులను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మోడల్ స్కూల్‌కు బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆర్టీసీ చైర్మన్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు నర్సింగ్ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# ఆధార్‌కు ఓటర్ కార్డు లింక్‌లో రికార్డు

### 75 రోజుల్లోనే కోటి మంది దరఖాస్తులు

**హైదరాబాద్,సెప్టెంబర్15:** ఆధార్‌కు ఓటర్ కార్డు లింక్ చేయడంలో తెలంగాణ సరికొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 75 రోజుల్లోనే కోటి మంది ఓటర్ కార్డులు ఆధార్‌కు లింక్ చేశారు. ఇప్పటికే బ్యాంకు ఖాతాల నుంచి ఇతరత్రా లావాదేవీలన్నింటికీ ఆధార్‌ను అనుసంధానం చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఓటరు కార్డు వంతు వచ్చింది. ఎన్నికల్లో పదే పదే దొంగ ఓట్లు వేస్తున్నారని, బూత్‌ల స్వాధీనానికి ప్రయత్నిస్తు న్నారని, ఏకపక్ష పోకడలకు వెళుతున్నారని ఫిర్యాదులు ఎన్నికల కమిషన్‌కు చేరాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని దేశమంతటా ఓటరు కార్డుకు ఆధార్ నెంబర్ లింక్ చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

# ఖమ్మంలో కూనంనేనికి ఘన స్వాగతం

### ఎర్ర పార్టీలను ఏకం చేస్తానని ప్రకటన

**ఖమ్మం,సెప్టెంబర్15:** రాష్ట్రంలో ఎర్ర జెండా పార్టీలను ఏకం చేసేందుకు కృషి చేస్తానని సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కూనంనేని సాంబశివ రావు అన్నారు. పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాక ఆయన మొదటిసారి సొంత జిల్లా ఖమ్మంకు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కమ్యూనిస్ట్ ఖిల్లా అని అన్నారు. తెలంగాణ ఉద్యమంతో పాటు ఎన్నో ఉద్యమాలు ఖమ్మం నుంచే పురుడుపోసుకున్నాయని చెప్పారు.



శ్రీ శారద సిద్ధిరామ నాట్యాలయం ఆధ్వర్యంలో కూచిపూడి గజ్జె పూజ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ గుండి యమున, కౌన్సిలర్ పంబాల రాము, విద్యార్థులు పాల్గొన్నారు.



కరీంనగర్ పట్టణం 60 వ డివిజన్ ముకురంపురలో సీసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులు, 34వ డివిజన్ గోదాం గడ్డలోని అంజనాద్రి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో కాంపౌండ్ గోశాల, కళ్యాణ మండపం సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన నగర మేయర్ దపంతులు యాదగిరి అపర్ణ సునీల్ రావు, 60 వ డివిజన్ కార్పొరేట్ వాల రమణారావు, 34 వ డివిజన్ కార్పొరేటర్ షాకీరా అంజూమ్ బర్కత్ ఆలీ.



జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా భాధ్యతలు చేపట్టిన జి. గంగాధర్ గురువారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శుభాకాంక్షలు తెలిపిన చైర్పర్సన్ శ్రావణి.



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరదిలోని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ సి.ఐ. గా ఎ. రాఘవేందర్. పద్మశాలి ముద్దుబిడ్డ రాఘవేందర్ స్టేషన్ ఘనపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు చేపడటం పట్ల సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి హర్షం.

## ఉత్తమ ఉపాధ్యాయుడు ఆదిరెడ్డికి సన్మానం

**కొడిమ్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం సంద్రాళ్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి కి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రభుత్వం జిల్లా స్థాయి ఉత్తమ




ఉపాధ్యాయ అవార్డు కు సెలెక్ట్ చేసి, కలెక్టర్ రవి, జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో నోడల్ ఆఫీసర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి ని సన్మానించారు. అవార్డు అందుకున్న ఆదిరెడ్డి ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, రీసోర్స్ పర్సన్స్, సిఆర్పిపిలు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎల్.ఎన్. నోడల్ అధికారి వెంకటేశ్వర్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాంపెల్లి మల్లేశం, అర్కాల శ్రీనివాస్, సాయిని ఐలయ్య, రీసోర్స్ పర్శన్స్, సిఆర్పిలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారిక కార్యక్రమమా!? పార్టీ కార్యక్రమమా?

### ఎమ్మెల్యేని ప్రశ్నించిన బీజేపీ కౌన్సిలర్ కృష్ణహరి

**జగిత్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్రతిపక్ష కౌన్సిలర్ల వార్డుల్లో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు నిర్వహిస్తే ప్రోటోకాల్ ప్రతిపక్ష పార్టీలు గెలిచిన వార్డుల్లో అధికారిక నిర్వహిస్తే సంబంధిత అధికారులు స్థానిక కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అవమానమని బిజెపి మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్ష కౌన్సిలర్ల వార్డుల్లో కనీస సమాచారం ఇవ్వకుండానే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కనుసన్నల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన తమను విస్మరించడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమే అని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధులు, ఫించన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించినపుడు సంబంధిత స్థానిక కౌన్సిలర్ లకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. స్థానిక టీఆర్ఎస్ నాయకులు వెంటరాగా కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని అది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తన సొంత డబ్బు ఖర్చు చేసినప్పుడు టీఆర్ఎస్ కార్యకర్తలను వెంటేసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు పార్టీలకతీతంగా స్థానిక కౌన్సిలర్లను ఆహ్వానించకపోతే అడ్డుకుంటామని తెలిపారు. ప్రోటోకాల్ పాటించకుండా అధికారిక కార్యక్రమాలకు సమాచారం ఇవ్వని అధికారులపై



ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు కృష్ణహరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ గుర్రం రాము, బీజేపీ నాయకులు పులి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపి, రోటరీ ఆధ్వర్యములో పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల సెప్టెంబర్ 15 ( ప్రజామంటలు):** ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల న్యూ హై స్కూల్ లో విద్యార్థులకు నోట్ బుక్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని బుక్స్ పంపిణీ చేసి అనంతరం 5 గురు నిరుపేదలకు 40 వేల రూపాయల విలువగల ఉచిత మోటరైజ్ కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతరం నీట్ లో ర్యాంక్ సాధించిన హృషికేశ్ రెడ్డి, రిషికేష్ రెడ్డి, విశాల్, అతర్వ, జెఈఈ మెయిన్స్ లో ర్యాంక్ సాధించిన విఘ్నేష్ లను అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ....దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి ది అని, పాటశాలలో సన్న బియ్యంతో పాటు నాణ్యమైన విద్యను అందజేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు అధిక మొత్తంలో జీతాలు చెల్లిస్తూ ఒక్కో విద్యార్థి పైన ఒక లక్ష రూపాయలు ఖర్చు చేస్తున్నామని అన్నారు. తాను గతంలో నేలపై కూర్చొని విద్యను అభ్యసించిన విషయం గుర్తు చేసుకున్నారు. మనది బీద దేశం అని పాఠశాలల్లో కొన్ని సౌకర్యాల విషయంలో ఇబ్బంది ఉన్నదని అన్నారు.తనది ఉన్నత కుటుంబం అయినా న్యూ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఒక డాక్టర్ గా ఎదిగానని అన్నారు. ప్రభుత్వ ఉపాద్యాయులు, పిల్లల తల్లి దండ్రులు పాటశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం పై దృష్టి పెట్టాలని కోరారు. ఛైర్మెన్ భోగ శ్రావణి ప్రవీణ్ , వైస్ చైర్మన్



గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు పంబాల్ రామ్ కుమార్, కప్పల శ్రీకాంత్, బోడ్ల జగదీష్, పిట్ట ధర్మరాజు, ఆపి రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, రేణుక, చారి, సంపత్, టివి సూర్యం, రాజు, అడ్వకేట్ లు నరేందర్, మల్లికార్జున్, ఆర్టి ఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, నాయకులు కూతురు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యంలో తెలంగాణ అగ్రస్థానం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 5వ వార్డ్ లోని సాయిరాం నగర్ ఉర్దూ మీడియం స్కూల్ లో 25 లక్షలతో మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను శంకు స్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పాఠశాలలో బాత్ రూం ల నిర్మాణం,అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారు. విద్య, వైద్యం, ఐటి, వ్యవసాయం రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. తెలుగు, హిందీ, ఉర్దూ అన్ని పాఠశాలల అభివృద్ధికి కృషి. ఉర్దూ మీడియం కు రాష్ట్రంలో ప్రాధాన్యం ప్రభుత్వ సైన్ బోర్డ్ లలో ఉర్దూలో రాయడం ప్రాధాన్యత మైనార్టీ లకు రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయటం జరిగిందని ఘనత కెసిఆర్కి దక్కుతుందని అన్నారు. నిధులు ఉన్నాయని, పనుల పర్యవేక్షణ అధికారులు చొరవ తీసుకుని పనుల వేగవంతం చేయాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... పట్టణంలో 16 పాఠశాలలు మన బస్తీ మన బడి కార్యక్రమం ఎంపిక అయ్యాయన్నారు. రాష్ట్రంలో విద్య వైద్యంకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం



గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణ ఫలితం గానే ఈనాడు జగిత్యాల పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ గుగ్గిల్ల హరీష్, పట్టణ పార్టీ బిసి సెల్ లవంగ రాజేందర్, విద్యార్థి విభాగం యం ఏ ఆరిఫ్,నాయకులు కూతురు శేఖర్, ఈఈ ఖాన్, డిఈ వాజిధ్ అలి, ఎంఈఓ గాయత్రి, జెఈ కుమార స్వామి, హెచ్ఎం నజీఎం అహమ్మద్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు హమీద్ భాయి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం సంబరాలు రక్తహీనతపై అవగాహన

**గొల్లపల్లి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట ఆత్మకూరు గొల్లపల్లి కస్తూర్బా పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించుకోవడం పోషణ మాసం యొక్క ప్రాముఖ్యత గ్రామీణ ప్రాంతాలలో ఉండే తల్లులకు గర్భవతులకు కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కలిగించడం గర్భవతులు తీసుకొనవలసిన జాగ్రత్తల గూర్చి రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు గుడ్లు గింజ ధాన్యాలు మాంసకృత్తులు ప్రోటీన్స్ తీసుకొనవలెనని మధ్యాహ్నం రెండు గంటలు విశ్రాంతి తీసుకొనవలెనని తెల్పడం ఈ పోషణ మాసంలో సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు అన్న ప్రసన్న ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. పుట్టినప్పటినుంచి ఐదు సంవత్సరాల వరకు పిల్లల పెరుగుదల బ్రెయిన్ డెవలప్మెంట్ బరువులు ఎత్తు జబ్బా చుట్టుకొలత పిల్లలు యొక్క పెరుగుదల కార్డులు చూపించి దాని యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించడము కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు మెడికల్ ఆఫీసర్ తో హెల్త్ చెకప్స్ పోషణ మాసం ప్రతిజ్ఞ. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య వైస్ ఎంపీపీ ఆవుల సత్యం సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి కస్తూర్బా ప్రిన్సిపాల్ వి. పద్మ



ప్రధానోపాధ్యాయులు దమ్మన్నపేట సర్పంచ్ మిల్కూరు అనసూయ ఉపసర్పంచ్ వనిత ఆత్మకూరు సర్పంచ్ తిరుపతి గర్భవతులు బాలింతలు తల్లులు కిశోర బాలికలు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఏఎన్ఎం విజయలక్ష్మి ఆశలు అంగన్వాడీ టీచర్స్ రజిత, సుశీల, వసంత, మమత పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువైరియా, జిల్లా హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ జీవన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధనరావు, హెడ్మాస్టర్ త్రివేణి.



## తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ నామకరణం గర్వకారణం

**కథలాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** తెలంగాణ నూతన సచివాలయానికి



అంబేద్కర్ నామకరణం గర్వకారణమని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ పేరు సచివాలయానికి పెట్టడం దేశానికి ఆదర్శమని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా వర్గాలతో పాటు పేదలైన అగ్రకులాల ప్రజలకు కూడా మానవీయ పాలన అందిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తోందని కేసీఆర్ పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే పార్లమెంట్ కొత్త భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

గంగాధర మండలం అచంపెల్లి గ్రామానికి చెందిన ఆరే శ్రీనివాస్ ప్రమాదవశత్తు చనిపోగా వారికి తెలంగాణ ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయల రైతు భీమా ప్రొసీడింగ్ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

## తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం సంతోషకరం

### రవిశంకర్

**కరింనగర్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** గంగాధర మండలం మధురానగర్




చౌరస్తాలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సెక్రటేరియట్ కు అంబేద్కర్ పేరు పెడదామని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు అన్నారు. పార్లమెంటు భవనానికి కూడా కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ పేరు పెట్టాలి. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడానికి, దళితులను ఆర్థిక అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారు. మహనీయుల త్యాగాలను గుర్తుంచుకునే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్లు పెట్టడం జరుగుతుంది. చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారు.

## క్రీడా ప్రాంగణం గురించి ఎమ్మెల్యేకు వినతి

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో గ్రామీణ



క్రీడాకారులకు సరైన మైదానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం పర్వత కోసం నిర్వహించే శారీరక పరీక్షలకు అర్హత పొందడానికి ప్రయత్నించడానికి సరైన మైదానం లేక హనుమకొండ కు వెళ్లడం జరుగుతుంది. ఇందు విషయంలో హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ ని వేడుకోవడం జరిగింది. త్వరలో మైదాన ప్రాంతాన్ని ప్రకటించాలని ఎల్కతుర్తి స్టూడెంట్ ఆర్గనైజేషన్ గొడిశాల వినయ్ చిట్టి గౌడ్, వంచనగిరి స్వామి, బొంకురి కార్తీక్, అడ్డూరి నవీన్, గణేష్, ఈరా సునీల్ కమలాకర్, కిరణ్, అఖిల్, రజినీకాంత్, జంపాల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాలకు చెందిన మెట్ట హరి కిరణ్ సేవ రంగంలో రవీంద్ర భారతి హైదరాబాదులో విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చర్ అకాడమీ జాతీయ స్థాయిలో అందించే గౌతమి 2022 నంది అవార్డు పురస్కారాన్ని అందుకున్నాడు.

## ఎఫ్.ఎల్.ఎన్. పై రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ

**కొడిమ్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల వనరుల కేంద్రం లో మండల రిసో ర్స్ పర్సన్ లకు ఎఫ్.ఎల్.ఎన్. (తొలి మెట్టు)



పై కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఒక రోజు శిక్షణ గురువారం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞాన%శీ% ప్రాథమిక సామర్థ్యలు అంచనా వేయడానికి వెళ్లే టప్పుడు, బడిలో పరిశీలిం చవలిసిన అంశాలు తెలియ జేశారు. పరిశీలించిన అంశాలను అక్కడే ఆన్లైన్ లో నమోదు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాంపెల్లి మల్లేశం, అర్కాల శ్రీనివాస్, సాయిని ఐలయ్య, రిసో ర్స్ పర్శన్స్ అరేటి వెంకటేశ్వర్లు, ముమ్మాడి హరికృష్ణ, కొండూరి సతీష్, ఏనుగు ఆదిరెడ్డి, వెంకటేశం, సంతోష్, శంకర్, ప్రవీణ్ కుమార్, అశోక్, రమేష్, శ్రీనివాస్, నాగరాజు,సిఆర్పీలు చందు, తిరుపతి, సాయిలు, తులసి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా ఈ నెల 17న జాతీయ జెండాను ఆవిష్కరించనున్న మంత్రి ఎర్రబెల్లి

**జనగామ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న జాతీయ జెండాను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, త్రాగునీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈనెల 17న ఉదయం 9.00 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని జిల్లా



కలెక్టర్ సి.హెచ్. శివ లింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ. జాతీయ సమైక్యత దినోత్సవ వేడుక నిర్వహణకు నియమించబడిన ఉన్నత అధికారులు, కలెక్టరేట్ ఆఫీస్ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది అందరు ఈనెల 17 న ఉదయం 8.00 గంటలకు కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించే వేడుకలకు తప్పక హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## నులి పురుగుల నివారణకై మాత్రల పంపిణీ

**కొడిమ్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో



గురువారం విస్డం విద్యా భారతి విద్యాసంస్థలలో నులి పురుగుల నివారణకై విద్యార్థిని విద్యార్థులకు మాత్రలు అందజేయడం జరిగింది. నులి పురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపం రక్తహీనతతో ఎప్పుడు అలసిపోతుంటారు. శారీరక, మానసిక అభివృద్ధి మందకోడిగా ఉంటుంది. అని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేసి ఈ మాత్రలు ఇవ్వడమైనది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం దీకొండ అశోక్ ఇక్బాల్ ఖాన్. ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

**మల్యాల సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్రంలో పలు



అభివృద్ధి కార్యక్రమాలకు మండల పరిషత్ నుండి మంజూరైన 4 లక్షల 58 వేల రూపాయలతో మల్యాల ఎంపీటీసీ1 పరిధిలో 3 డ్రైనేజీలకు ఎంపీపీ విమల, సర్పంచ్ సుదర్శన్, ఎంపీటీసీ1 ఆగంతం రవళి- వంశీధర్ గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ... గ్రామ అభివృద్ధే తమ ప్రథమ లక్ష్యం అని డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణలు పాటించాలని సూచించారు. చెత్తని మురుగు కాలువల్లో వేయకుండా చెత్త డబ్బాల్లో వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరెపు వజ్రమ్మ, సంగ మల్లయ్య, సంగ సత్యనారాయణ, మిట్టపెల్లి దశరథం, ఆసం శివ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చింతకుంటలో రోడ్డు మరమ్మత్తు పనులు



**కథలాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** ఇటీవల కురిసిన వర్షాలకు చింతకుంట గ్రామంలోని పలు వార్డుల్లో రోడ్లు వర్షానికి దెబ్బతిన్నాయి. ఈ సమస్యను గ్రామస్థులు సర్పంచ్ భైర హేమలత మల్లేష్ దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే చొరవ తీసుకుని రోడ్ల మరమ్మతులు చేపట్టారు. వార్డుల్లో ఏర్పడిన గుంతలను పరిశీలించి మట్టితో మరమ్మత్తులు చేయించడంతో గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా రాకపోకలు

# మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం

- వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర వక్రీకరిస్తే ఖబర్దార్
- మాజీ ఎమ్మెల్సీ. ప్రొఫెసర్ నాగేశ్వర్

**కరీంనగర్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా కరీంనగర్ విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ.... భారతదేశం అనేక జాతులు,కులాలు మతాల సమైక్యతో ఉందని ఈ దేశాన్ని విభజించి కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని అన్నారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బిజెపి దేశభక్తులమని గొప్పలు చెప్పుకుంటుందని, వీర తెలంగాణ సాయిధరైతంగా పోరాటాన్ని వక్రీకరించి సాయుధ పోరాటంలో పాల్గొనని బిజెపి, తెలంగాణ విమోచన దినం పేరిట హిందూ ముస్లింల గొడవలుగా చరిత్రను వక్రీకరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వీర తెలంగాణ పోరాటంలో పాల్గొన్న షోయబుల్లాఖాన్, తో పాటు అనేకమంది హిందూ ముస్లింలు పాల్గొన్నారనీ గుర్తు చేశారు. ఈ దేశ ప్రజలను చిత్రహింసలు పెట్టిన కాసిం నైజాం నవాబును సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏ జైల్లో పెట్టలేదని పైగా వారికి పట్టాభిషేకం కడుతూ రాచ మర్యాదలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో కుల దురహంకార తెలుగు ఉన్నాయని పరువత్తెలు జరుగుతున్నాయని వీటన్నిటి పైన ప్రజలను చైతన్యం చేస్తూ ఎస్ఎఫ్ఐ పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం వచ్చేవరకు ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటాలు నిర్వహించాలని, ఎస్ఎఫ్ఐ అన్ని అంశాల పైన అవగాహన కలిగి ఉండాలని నిరంతరం అధ్యయనం చేయాలని అన్నారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు జీవన భద్రత లేదని శ్రమ దోపిడి ఎక్కువైందని కేవలం అదాని అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు కోవిడ్ తర్వాత విద్యా వ్యవస్థ అతులకుతలం అయిందని విద్యారంగం తీవ్ర సంక్షోభం అసమానతలతో కూరుకుపోయిందని అన్ని రంగాల ఆ సమత అసమానతలను జయించాలంటే విద్యనే ప్రదా నంఅన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐక్యంగా



ఉన్న హిందూ ముస్లిం లను కాశ్మీర్ఫై రజాకార్ల ఫైలు అంటూ చరిత్రను వక్రీకరించే సినిమాలను ప్రోత్సహించి, సమాజాన్ని విభజించి పాలించాలని చూస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన ఎమ్మెల్యేలను బిజెపి పార్టీ సంతలో సరుకుల వలే కొనుగోలు చేస్తూ రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు, వి.పి. సాను, మాయుక్ భిశ్వాస్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామ్మూర్తి, నాగరాజ్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రజనీకాంత్, శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, గర్ల్స్ కన్వీనర్ ఎం. పూజ, పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఆసరా పెన్షన్లు

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్ హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఎల్కతుర్తి మండలంలో ఆసరా పెన్షన్లు గతంలో 5340 మంది పెన్షన్ లబ్ధిదారులకు 1 కోటి 19 లక్షల 7 వేల 808 రూపాయల ప్రతి నెల లబ్దిదారుల అకౌంట్లో జమ అయ్యాయి. నూతనంగా 1241 పెన్షన్లు మంజూరు అయ్యాయి. 25 లక్షల 49 వేల 840 రూపాయల నేరుగా ప్రతి నెల లబ్దిదారుల అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. మొత్తం ప్రతి నెల ఆసరా పెన్షన్ల రూపంలో మండలానికి 1 కోటి 45 లక్షల 20 వేల 648 రూపాయలు సంక్షేమం రూపంలో పేదలకు ఖర్చు చేస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా 50లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయి. ఈ పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. పుట్టిన శిశువు నుండి చనిపోయే వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. 70 ఏండ్ల పరిపాలన లో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదు. పల్లెల అభివృద్ధికి దండిగా నిధులు, అభివృద్ధి సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. కల్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు అవుతున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది. ఎవరు అడగకముందే కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు దేశంలోని ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. గతంలో రైతుల ఆత్మహత్యలు ఉంటుండే. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు ఎప్పుడు పోతుందో తెలియదు. ఎరువులు విత్తనాల కోసం లైన్లో వేచి



ఉండే పరిస్థితి. చెప్పులను కూడా లైన్లో పెట్టాల్సిన పరిస్థితి ఉండేది. కనీసం తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకుని సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి లోకి తీసుకురావడం జరుగుతుంది. అందులో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి నీళ్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. ఎక్కడికక్కడ పల్లెలను పట్టణాలను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. ఇప్పటివరకు రైతుబంధు ద్వారా 50 వేల కోట్ల రూపాయలు నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఆసరా పెన్షన్ ల ద్వారా వృద్ధులకు ఒంటరి మహిళలకు వితంతువులకు రెండు వేల పదహారు రూపాయలు, వికలాంగులకు మూడు వేల పదహారు రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. 1000 గురుకుల పాఠశాలలు స్థాపించి నిరుపేద బిడ్డలకు ప్రతి సంవత్సరానికి ఒక విద్యార్థి పై లక్ష ఇరవై వేలు రూపాయలు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

### తెలంగాణ నూతన సచివాలయ భవనానికి

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలి

- టిఆర్ఎస్, బిజేపి పార్టీలు ఎవరు, దేనికి ఏ పేరు పెడతారో వేచి చూస్తాం
- ప్రజాస్వామ్య పాలకుల వైఫల్యం పై ముందే హెచ్చరించిన దార్శనికుడు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత

**చిగురుమామిడి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కూడా మూల కారణం అంబేద్కర్ అని, రాజ్యాంగంలో ఆర్టికల్-3 లేకపోతే, కొత్త రాష్ట్రాలకు అవకాశం ఇవ్వకపోతే ఈ రోజు మనకు సొంత రాష్ట్రమే లేదని, ఈ శాసనసభే లేదని ఆయన అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంతో దేశ నిర్మాణం సాగాలన్న అంబేద్కర్ ఆశయాలను దాసరి గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో స్వేచ్ఛ లేదని, ఎవరైనా స్వేచ్ఛగా మాట్లాడితే, దాడులతో భయపెడుతున్నారని దాసరి ఆరోపించారు. భాషా ఆధిపత్యాన్ని, ప్రాంతీయ ఆధిపత్యాన్ని అంబేద్కర్ వ్యతిరేకించినట్లు ఆయన తెలిపారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామిక ఔన్నత్యం, జాతీయ సమైక్యతకు అంబేద్కర్ సమున్నత ప్రతీక. 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే ఆయన బోధనలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరణలో చూపించాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు, సామాజిక విప్లవకారుడు, ఆర్థిక నిపుణుడు, రాజకీయ తత్వవేత్త,



పీడిత ప్రజల ప్రియ బాంధవుడు అంబేద్కర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను బోధిస్తూ, లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, తెలంగాణ ప్రయోజనాలకు, హక్కులకు విఘాతం కలిగిన ప్రతిచోటా పోరాడి 14 ఏండ్లపాటు అంబేద్కర్ చూపిన బాటలో నడిచి, ఆయన రాసిన రాజ్యాంగం ఆధారంగానే రాష్ట్రం సాధించుకుని అధికారంలో కొనసాగుతున్న టిఆర్ఎస్ పార్టీ నూతన సచివాలయానికి ఆ మహానుభావుడి పేరుతో పాటు పంజాగుట్ట లో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని దాసరి ప్రవీణ్ కుమార్ నేత డిమాండ్ చేశారు.

# నేడే భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జనగామ జిల్లా సదస్సు

**జనగామ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఈనెల 16 శుక్రవారం జనగామ జిల్లా సదస్సు జరుగుతుందని జనగామ జిల్లా అధ్యక్షులు రాచమల్ల కొమురయ్య అన్నారు. గురువారం జనగామ,రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రమ శక్తి అవార్డు గ్రహీత కమల ఐలన్న ముఖ్య అతిథిగా హాజరౌతున్నారని తెలిపారు.జనగామ జిల్లా బస్టాండ్ సమీపంలో ఉన్న జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జరగబోయే జిల్లా సదస్సు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్మికులందరు జిల్లా మొత్తం పని బంద్ చేసి సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండల కేంద్రం గ్రామం కుర్చపెల్లి గ్రామ అధ్యక్షులు జిల్లా కార్యదర్శి, తూడి అంజన్న, జిల్లా ప్రచార కార్యదర్శి గొడిశాల ఐలేష్, జిల్లా కోశాధికారి వాతల యాదగిరి, రఘునాథపల్లి మండల అధ్యక్షులు పసుల ఏలియా, మండలం ప్రధాన కార్యదర్శి పోకల శ్రీనివాస్, కుర్చపల్లి గ్రామ అధ్యక్షులు సిహెచ్ రమేష్, కంచనపల్లి గ్రామ అధ్యక్షులు కొంగరి ఎల్లయ్య,



గ్రామ ప్రధాన కార్యదర్శి గొడిశాల ఎల్లయ్య, స్టేషన్ ఘన్‌పూర్ మండలం కేంద్రంలో గ్రామ ఇప్పగూడెం అధ్యక్షులు గొడిశాల యాదగిరి, గొడిశాల చిన్న సంపత్, గొడిశాల పెద్ద సంపత్, బి. రామచందర్, కే. రాజు, దామర అశోక్, లింగ బోయిన శీను, గట్టయ్య, కొమురయ్య, లింగస్వామి, బి కుమార్ సముద్రాల గ్రామ అధ్యక్షులు వెంకటేష్, గ్రామ ఉపాధ్యక్షులు జేమ్స్ పసుల వెంకటస్వామి, ప్రచార కార్యదర్శి కుమ్మరి కుంట్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## 17న ఘనంగా హైదరాబాద్ విమోచన వేడుకలు

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** హైదరాబాద్ విముక్తి దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం సిటీలోని



చార్మినార్ నుంచి అసెంబ్లీ వద్ద నున్న సర్దార్ వల్లబాయి పటేల్ విగ్రహం వరకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆలిండియా కోలీ ముదిరాజ్ సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్, బీజేపీ నాయకుడు పొట్లకాయల వెంకటేశ్వర్లు అసెంబ్లీ వద్ద నున్న సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రానున్న సెప్టెంబర్ 17న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క తెలంగాణ వాది హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొని, అమరులను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు నీరజ ముదిరాజ్, శ్రీనివాస్ రాజ్, నాగరాజు, శ్రావన్, మహేశ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాజ్య పాదయాత్ర సంఘీభావంగా జనగామ జిల్లాలో పాదయాత్ర

**జనగామ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని 3 కోట్ల బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర 6 నెలలు,



3500 కి.మీ. పూరైన సందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షుడు శేఖర్ మహారాజ్ ఆధ్వర్యంలో జనగామ మండలంలో పెంబర్తి గ్రామం నుంచి జనగామ జిల్లా అంబేద్కర్ విగ్రహం వరకు పది కిలోమీటర్ల సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. పెంబర్తి గ్రామ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, గౌడ సంఘ అధ్యక్షులు బిఎస్పి జనగామ జిల్లా ఇన్చార్జి నిర్మల రత్నం యాత్రకు సంఘీభావం తెలిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరంజీవి మహారాజ్, వివిధ మండల అధ్యక్షులు ప్రశాంత్ మహారాజ్, పరశురామ్ మహారాజ్, ప్రభాకర్ మహారాజ్, భాను ప్రసాద్ మహారాజ్, పరుశరాములు మహారాజ్, వెంకట్ స్వామి మహారాజ్ పాల్గొన్నారు.

## సుమకు డాక్టరేట్‌తో పాటు బెస్ట్ రిసెర్చర్ అవార్డు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** ముల్కనూర్ గ్రామానికి చెందిన వంగ సుమ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో




కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం, విజయవాడ నుండి పిహెచ్డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టాను అందుకున్నారు. విపత్తుల నివారణ మరియూ మిలటరీ కమ్యూనికేషన్ లలో ఉపయోగించే మొబైల్ అడాక్ నెట్వర్క్ లో డేటా కమ్యూనికేషన్ మరియూ భద్రతని పెంచే పద్ధతులపై పరిశోధన చేసినందుకు గాను విశ్వవిద్యాలయం ఈ అవార్డును ప్రధానం చేసింది. దీనితో పాటు ఇటీవల నిర్వహించబడిన ఐజెఐఈఎంఆర్- 2022 లో ఉత్తమ మహిళా పరిశోధకురాలుగా అవార్డు అందుకున్నారు. పరిశోధన సమయంలోనే నెట్, సెట్ ఉత్తీర్ణత సాధించడంతో పాటు సుమకు చెందిన 12 పరిశోధనా పత్రాలు అంతర్జాతీయ స్కోపస్ జర్నల్స్ లో ప్రచురించబడ్డాయి. ప్రస్తుతం సుమ కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా తన పరిశోదనకు తోడ్పాటును అందించిన గైడ్ డాక్టర్ యండి. అలీ ఉస్సేన్ కు, తోటి అధ్యాపకులకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ములుకనూర్‌లో ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వొడితెల

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని ములుకనూర్ లో నూతన ఆసరా ఫించన్ల పంపిణీ





కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా%. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో ప్రగతి సాధించిందన్నారు. అలాగే అన్ని పథకాలకు అర్హులైన వారందరికీ ఇంకా ఎటువంటి సంక్షేమ పథకాలు అందుతాయో అనే దానిపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి మంచి నీరు , 24 గంటలు విద్యుత్, శాంతిభద్రతలు, నిరుపేదల ఆడపిల్లల కోసం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి అనేక పథకాలు తీసుకోచ్చారని చెప్పారు. అలాగే రైతులకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.

# బల్కంపేటలో పర్యటించిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గంలోని బల్కంపేట బాబు జగ్జీవన్రామ్ నగర్ లో గురువారం



మాజీ మంత్రి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా బస్తీ సమస్యలను స్థానికులు మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. గతంలో బస్తీ రోడ్డు నిర్మాణ సమయంలో ముందుగా డ్రైనేజీ, తాగునీటి పైప్ లైన్ మరమ్మతులు చేయమని తాము జీ.హెచ్.ఎమ్.సీ అధికారులను కోరితే, ఇప్పటివరకు అటు మరమ్మతు పనులు గాని ఇటు రోడ్డు నిర్మాణ పనులు గాని చేయడం లేదని స్థానికులు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తో మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన వాటర్ వర్క్స్ అధికారులతో ఫోన్ లో సంప్రదించారు. వారం రోజుల్లో రూ 13 లక్షల వ్యయంతో పనులను పూర్తి చేస్తామని వారు హామినిచ్చారు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డిని స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ పి.నరేందర్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్, నాయకులు రజని, వంశీకృష్ణ, కృష్ణ, రాజు, రవి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కళోత్సవాలలో అవకాశం కల్పించండని మంత్రి గంగులను కలసిన కళాకారులు

**కరీంనగర్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** కరీంనగర్ లో ఈ నెల సెప్టెంబర్ బి30 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు 3 రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన కరీంనగర్ కాళోత్సవాలలో తమకు అవకాశం కల్పించాలని పలువురు కళాకారులు బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో కలిశారు.ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ సారథ్యంలో పలువురు కళాకారులు కాళోత్సవాల నిర్వహణ పై సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ కళోత్సవాలను కనివినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాల్లో ఉన్న కళాకారులను ఒకే వేదిక పై తీసుకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. కరీంనగర్ జిల్లా కవులకు, కళాకారులకు పుట్టినిల్లు అని, ఎంతోమంది కవులను, కళాకారులను, సాహితీ వేత్తలు, ఒగ్గు కళాకారులను బాహ్య ప్రపంచానికి పరిచయం చేసిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, క్లాసికల్ డాన్సర్ నాగ దుర్గ, సోని మంత్రిని కలిశారు.



# కీరవాణి తనయుడి దొంగలున్నారు జాగ్రత్త

స్వర మాంత్రికుడు ఎమ్.ఎమ్ కీరవాణి తెలుగు చిత్రసీమలో గొప్ప సంగీత దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్నాడు. ఆయన ఇద్దరు కొడుకుల్లో పెద్దకొడుకు కాలభైరవ సింగిర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. చిన్న కొడుకు శ్రీసింహా హీరోగా నిలదొక్కుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. శ్రీ సింహా 'యమదొంగ' సినిమాతో ఇండస్ట్రీలోకి చైల్డ్ ఆర్టిస్టుగా ఎంట్రీ ఇచ్చాడు. జూ.ఎన్టీఆర్ చిన్నప్పటి క్యారెక్టర్‌లో నటించి ప్రశంసలు అందుకున్నాడు. ఆ తర్వాత దర్శకుడు అవుదామని ఉద్ధేశంతో సుకుమార్ దగ్గర 'రంగస్థలం' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. అయితే అనూహ్యంగా హీరో అవతారమెత్తి 'మత్తు వదలరా' చిత్రాన్ని చేశాడు. మొదటి సినిమాతోనే నటుడుగా గొప్ప ప్రశంసలు దక్కించుకున్నాడు. ఆ తర్వాత 'తెల్లవారితే గురువారం' ఎప్పుడు వచ్చిందో కూడా ఎవరికీ తెలియకుండా వెళ్ళిపోయింది. ఇక ఇప్పుడు 'దొంగలున్నారు జాగ్రత్త' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. సతీష్ త్రిపుర దర్శకత్వం వహించాడు. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే ఓ కారును దొంగలించే క్రమంలో డోర్ ఓపెన్ చేసి లోపల కూర్చుంటాడు. కాసేపటి తర్వాత డోర్ ఓపెన్ చేస్తే రాదు. ట్రైలర్ మొత్తం ఆసక్తికరంగా సాగింది. కాలభైరవ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ థ్రిల్ ఫీల్‌ను కలిగిస్తుంది. సర్వైవల్ థ్రిల్లర్




జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించాయి. సముద్రఖని కీలకపాత్రలో నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 23న విడుదల కానుంది.

## నాగార్జున ది ఘోస్ట్‌పై

# క్యూరియాసిటీ

### నేడు పాటను విడుదల చేయనున్న మేకర్స్




గత కొన్నేళ్ళుగా వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతున్న నాగార్జునకు 'బంగార్రాజు'తో మంచి విజయం వచ్చింది. ప్రస్తుతం నాగార్జున ఇదే జోష్‌తో 'ది ఘోస్ట్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కిన అక్టోబర్ 5న విడుదల కానుంది. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తూ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నారు. తాజాగా ఈ చిత్రంలోని 'వేగమ్' సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. 'వదలక వదిలే ప్రాయం' అంటూ సాగే మెలోడీయస్ ప్రోమో ఆకట్టుకుంటుంది. భరత్-సురభ్ స్వర పరిచిన ఈ పాటను కృష్ణ మదినేని రచించగా.. కపిల్ కపిలన్, రమ్య బెహరా ఆలపించారు. ఈ పాటు ఫుల్ సాంగ్‌ను శుక్రవారం సాయంత్రం 4.05 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మలేషియాలో ఈ పాటను చిత్రీకరించారు. ఈ చిత్రంలో నాగార్జునకు జోడీగా సోనాల్ చౌహన్ హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీ వెంకటేశ్వరా సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్ స్టార్ ఎంట్టంల్గ÷నమెంట్స్ బ్యానర్‌లపై సునీల్ నారంగ్, పుస్కురి రామ్‌మోహన్ రావు, శరత్ మరార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని హిందీలోనూ విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారట. ఇప్పటికే పుష్ప చిత్రాన్ని బాలీవుడ్‌లో విడుదల చేసిన డిస్ట్రీబ్యూటర్ మనిష్‌తో మేకర్స్ డీల్ గురించి చర్చించుకుంటున్నారట.

## వెంకీ కుడుములతో

# చిరు చిత్రం రద్దు ?



మెగాస్టార్ చిరంజీవి యువ దర్శకుడు వెంకీ కుడుములతో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తున్నట్లు గతంలోనే ప్రకటన వచ్చింది. ఈ చిత్రాన్ని ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాత డీ.వి.వి దానయ్య రూపొందిస్తున్నట్లు వెల్లడించాడు. అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా కాన్సిల్ అయిందని తెలుస్తుంది.టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం వెంకీ కుడుముల ప్రాజెక్ట్‌పై చిరు అంతగా ఆసక్తి చూపడం లేదట. మెగాస్టార్ ముందుగా సెకండ్ హాఫ్‌ను మార్చమని డైరెక్టర్‌కు చెప్పాడట. వెంకీ కుడుముల కూడా దాన్ని మార్చాడట. అయితే మార్చిన సెకండ్ హాఫ్ కూడా చిరుకి అంతగా నచ్చలేదని టాక్. ఆచార్య ఫేయిల్యూర్‌తో చిరు చాలా విషయాల్లో పలుమార్లు ఆలోచిస్తున్నాడట. అయితే దీనిపై కొందరు సినిమాను క్యాన్సిల్ చేయలేదని.. హోల్డ్‌లో పెట్టాడని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇందులో నిజమెంతుందో తెలియాలంటే ఇంకొన్నిరోజులు వేచి చూడాల్సిందే. ఈ ప్రాజెక్ట్ కోసం వెంకీ కుడుమలు దాదాపు రెండు సంవత్సరాలుగా వేయిట్ చేస్తున్నాడు. ఇక ప్రస్తుతం వెంకీ కుడుముల ఓ యంగ్ హీరోతో తన జానర్ సినిమాను చేయాలని నిర్ణయించుకున్నాడట. వెంకీ కుడుముల గతంలో 'ఛలో', 'భీష్మ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించాడు. ఈ చిత్రాలు కమర్షియల్‌గా హిట్టవడమే కాకుండా, ఆయా హీరోల కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్‌లగా నిలిచాయి.

# ఉప్పెన బ్యూటీకి దక్కని బ్లాక్‌బస్టర్

### ఆరు సినిమాల్లో నటించినా దక్కని మంచి పేరు


ఉప్పెన వంటి బ్లాక్ బస్టర్ సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి... బేబమ్మగా తొలి చిత్రంతోనే ప్రేక్షకులను ఆకట్టుకుని యువ హృదయాలను కొల్లగొట్టింది. దీంతో అమ్మడికి వరుస అవకాశాలు క్యూలు కట్టాయి. ముఖ్యంగా టైర్-2 హీరోలకు మీడియం బడ్జెట్ సినిమాలకు ఈ బ్యూటీ ఫస్ట్ ఛాయిస్ గా మారిపోయింది. అయితే వరుస సినిమాలు చేస్తున్నా బ్లాక్ బస్టర్స్ మాత్రం రావడం లేదు. 'శ్యామ్ సింగరాయ్' చిత్రంతో నేచురల్ స్టార్ నాని సరసన కృతి హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నా.. బాక్సాఫీస్



వద్ద ఆశించిన కలెక్షన్స్ అందుకోలేకపోయింది. కాకపోతే ఓటీటీలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. అయితే ఈ మూవీలో కృతి శెట్టి పాత్రకు ప్రాధాన్యత లేకపోవడంతో ఎవరూ ఆమె గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. ఇక అక్కినేని నాగచైతన్యకు జోడీగా 'బంగార్రాజు' చిత్రంలో కృతి నటించింది. అక్కినేని తండ్రీకొడుకులు కలిసి చేసిన ఈ సినిమాలో నాగలక్ష్మి అనే గ్రామీణ యువతి పాత్రలో ఆమె కనిపించింది. సంక్రాంతి సీజన్‌లో రిలీజ్ అయిన ఈ చిత్రం.. ఓ మోస్తరు విజయాన్ని సాధించింది. రామ్ పోతినేని నటించిన ద్విభాషా చిత్రం 'ది వారియర్' లోనూ కృతి హీరోయిన్‌గా కనిపించింది. ఇది ఆమెకు తమిళ్ డెబ్యూ. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. దీంతో కోలీవుడ్ లో పాగా వేయాలనుకున్న అమ్మడి ఆశలు ఆడియాసలయ్యాయి. దీని తర్వాత యూత్ స్టార్ నితిన్ 'మాచర్ల నియోజకవర్గం' సినిమాలోనూ హీరోయిన్‌గా చేసింది. ఇది కూడా డిజాస్టర్‌గా మారడంతో కృతి ఖాతాలో మరో ఫ్లాప్ వచ్చినట్లైంది. ఈ క్రమంలో ఇప్పుడు సుధీర్ బాబుతో కలిసి 'ఆ అమ్మాయి గురించి చెప్పాలి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటి వరకు కృతిశెట్టి ఆరు తెలుగు సినిమాలలో హీరోయిన్‌గా నటించింది. ఇటీవల కాలంలో ఏ హీరోయిన్ కూడా ఇన్ని ప్రాజెక్ట్స్‌లో భాగం కాలేదని చెప్పాలి. కాకపోతే ఆమె ఆశించిన మేర విజయాలు అందుకోలేకపోయింది. 'ఉప్పెన' తర్వాత కృతి పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ సినిమాలను ఎంచుకోవడం లేదని.. అందుకే ఆమెకు తగిన పేరు రాలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## దసరా నుంచి పెద్ద ఎత్తున ఆదిపురుష్ చిత్ర ప్రచారం

ప్రభాస్ నటించిన ప్యాన్ ఇండియా చిత్రం ఆదిపురుష్ ప్రచారానికి పెద్ద ఎత్తున శ్రీకారం




చుట్టబోతున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో ప్యాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న చిత్రం కావడంతో మారుమూల ప్రాంతాల ప్రేక్షకులకు కూడా ఈ చిత్రాన్ని చేరువ చేసే ప్రయత్నాల్లో మేకర్స్ ఉన్నారని తెలుస్తోంది. దీనిలో భాగంగా ప్రచారం కూడా ముమ్మరంగా చేయాలనుకుంటున్నట్లు వినికిడి. ఈ దసరా నుంచే ప్రచారా కార్యక్రమాలకు నాంది పలకనున్నారని చిత్ర వర్గాల నుంచి సమాచారం అందింది. దేవి నవరాత్రుల నుంచి ప్రమోషన్స్ షురూ కానున్నాయి. బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్‌తో ఈ చిత్రం ప్రకటించినప్పటి నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి. రామాయణం ఆధారంగా రూపొందుతున్న కథ కావడంతో ప్రేక్షకుల్లో ఇంకాస్త ఆసక్తి పెరిగింది. అంచనాలకు తగ్గట్లే చిత్ర బృందం కూడా కసరత్తులు చేస్తోంది. దసరా కానుకగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నారనీ, అక్టోబరు 3న ఫస్ట్ లుక్ బయటకు రానుందని బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం. ఈ చిత్రంలో ప్రభాస్ రాఘవగా, కృతీసనన్ జానకిగా సైఫ్ అలీఖాన్ లంకేశ్‌గా, సన్నీసింగ్ లక్ష్మణగా నటిస్తున్నారు.

## ప్రతి జిల్లాలో ఇంజినీర్ కళాశాల ప్రతి నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి

### ఎస్.ఎఫ్.ఐ. తెలంగాణ రాష్ట్ర మహాసభలో తీర్మానం

**జనగామ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** కరీంనగర్‌లో జరుగుతున్న




ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర 4వ సభలో జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం హాజరై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంకేతిక విద్యకు నిధులు పెంచాలని తీర్మానం పెట్టగా రాష్ట్ర కేంద్రం ఆమోదం తెలిపిందని అన్నారు. అదే విధంగా ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ ప్రతి జిల్లాకు ఇంజినీర్ కళాశాల ఏర్పాటు చేస్తానని, ప్రతి నియోజక వర్గంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తానని అబద్ధపు ప్రచారాలు హామీలు ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీలు ఏదైతే ఉందో వెంటనే హమాలు పర్చాలని తీర్మానం ప్రవేశ పెట్టగా రాష్ట్ర కేంద్రం ఆమోదం తెలిపిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీర్ కళాశాల లు దాదాపుగా 250 పైన ఉన్నాయని మొత్తం 1,11,147 విద్యార్థులు సీట్లు ఉన్నాయని అన్నారు కానీ కొన్ని కాలేజీలు ఎఐసిటిఇ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని, డొనేషన్ల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు లాగుతున్నారన్నారు.

## నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలిపిన తెరాస నాయకులు

**కరీంనగర్ సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** విద్యార్థి ఉద్యమ నాయకులు



పొన్నం అనిల్ కుమార్ గౌడ్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకం అయిన ఉద్యమ నాయకుడు పొన్నం అనిల్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానం చేసినా తెరాస నాయకులు మానకొండూర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు, మేకల శ్రీకాంత్, చుక్క శ్రీనివాస్, బూర తిరుపతి, పోట్లపెల్లి శివ క్రిష్ణ, రవి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుక

**ధర్మపురి సెప్టెంబర్ 15 (ప్రజామంటలు):** ధర్మపురి మండల కేంద్రంలో



త్రయాహిక పద్ధ తిలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగ వాన్ జయంతి వేడుకలను గురువారం గోదావరి తీరాన గల విశ్వ బ్రాహ్మణ సంఘమందు ఘనంగా ప్రారంభించారు. విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ధర్మపురి అధ్యక్షులు ఉప్పుల రమేశ్, ప్రధాన కార్యదర్శి ఉప్పులు రాకేష్, ఉపాధ్యక్షులు కట్ట రాజమౌళి, కోశాధికారి, లక్ష్మీ నారాయణ, గౌరవ అధ్యక్షులు బెజ్జారపు గంగాధర్, కార్యవర్గ సభ్యుల నేతృత్వంలో గురువారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో ప్రారంభ కార్యక్రమాలుగా తిమ్మాపూర్ కు చెందిన యాజ్ఞకులు రాజశేఖరాచారి, వెంకటా చారి ఆచార్యత్వంలో ధర్మపురి లో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వకర్మ విగ్రహంను ఊరేగింప గా గోదావరి తీరంలోని స్వర్ణకార సంఘము భవనం వరకు మంగళ వాయిద్యాలు, మహిళల మంగళహారతులతో తీసుకొని వెళ్ళారు. 3రోజులపాటు కొనసాగే కార్యక్రమాల్లో మొదటి రోజు, మంగళ వ్యాద్యాలు తోడురాగా, మహిళలు మంగళ హారతులు పట్టగా, దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమార్చనలో అధిక మహిళలు పాల్గొన్నారు. విశ్వకర్మ యూత్ తది తరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## గాడ్ ఫాదర్‌లో చిరు, సల్మాన్‌ల డ్యాన్స్ అదుర్స్

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అగ్రహీరోలగా వెలుగొందుతున్న చిరంజీవి, సల్మాన్ ఖాన్ ల డ్యాన్స్ చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.



చిరు నటిస్తున్న లెటెస్ట్ మూవీ 'గాడ్ ఫాదర్' సినిమాలో 'సల్లూ భాయ్' కీలక ఎ ా ( త ' పోషిస్తున్నారు. వీరిద్దరూ ఓ సాంగ్ లో స్టెప్పులేశారు. సాంగ్ ప్రోమోను ఇటీవలే మేకర్స్ వదిలారు. 'థార్ మార్ థక్కర్ మార్' సాంగ్ లో సల్మాన్, చిరు డ్యాన్స్ చూసి అభిమానులు ఫుల్ ఖుష్ అయిపోయారు. ఒకే రకమైన దుస్తులు ధరించి వీరు డ్యాన్స్ చేశారు. థమన్ సంగీతాన్ని అందించగా.. ప్రభుదేవా కొరియోగ్రఫీ చేశారు. శ్రేయా ఘోషల్ పాటని ఆలపించగా.. అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 5న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమలో హీరో సత్యదేవ్ రాజకీయ నాయకుడి పాత్రలో నటించాడు. ఇందులో చిరుకి చె÷-లలెలు పాత్రలో నయనతార నటించింది. ఈ చిత్రానికి మోహన్ రాజా దర్శకత్వం వహిస్తుండగా, ఆర్‌బీ చౌదరి, ఎన్‌వీ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీలో రిలీజ్ చేయనున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com